ANDHRA MAHANEEYULU

ఆంధ్ర మహనీయులు

కవి

శ్రీ చిలుకూరి వీరభద్రరావుచే

వ్రాయఁబడినది.

రెండవ కూర్పు 1000 ప్రతులు

మాదిరెడ్డి సుబ్బారావుచే

ప్రకటితము.

1952

రాజమహేంద్రవరము.

 [Price Rs. 0—12—0

విషయసూచిక

విశ్వనాథనాయకుఁడు.

పదునేనవశతాబ్దాంతమున దక్షిణహిందూదేశమునఁ బ్రవర్ధమానమై వెలుంగుచుండిన విజయనగరసామ్రాజ్యమును సాళువ నరసింహరాయలవారు సుప్రసిద్ధియైన ప్రతాపాఢ్యులై పరిపాలనము సేయుచుండ నానక్రమస్త్రీకాద్యనేకగ్రామములలో నొక్కఁడుగానుండి పేరెన్నికఁగాంచినవాఁడు కోట్యము నాగమనాయకుఁడు. పవిత్రపుణ్యక్షేత్ర మగుకాంచీపుర మీతని జన్మస్థానము. ఇతనిది కాశ్యపగోత్రము; బలిజ కులము. ఈ తెలుఁగునాయఁడు విక్రమస్థైర్యమున కధ్యక్షుఁడును, కార్యక్షేత్రములోఁ బ్రముఖుండును, తుళువవంశదీపకుండును నగు నరసనాయనికిఁ జేదోడు వాదోడుగా నుండి సామ్రాజ్యమువ్యాప్తి వైభవములోఁ బ్రవర్తించుచు చోళపాండ్య రాజులపై నతఁడు దండయాత్ర వెడలినప్పు డాతనితోఁగూడ నుండి సామ్రాజ్యమునకు విజయప్రాభవముల నమకూర్చి మన్ననకుఁ బాత్రుఁడైన ప్రియనేస్తగాఁడు. ఇంతియె గాక సాళువ నరసింహరాయల మరణానంతరము సామ్రాజ్యము నేలిన వంశమువా రాక్రమించుకొనుటకుఁ బ్రయత్నించినప్పుడు నెన్నివిధములఁ దోడ్పడిన దండనాథుఁడు. తన వంశ

మున కీర్తిఁ గాంచినది యనుకృతిని మఱువక కృష్ణదేవ రాయలు విశ్వాసపాత్రుఁ డయినయీతని యెడ నధిక ప్రేమను జూపుచుఁ దన 'తోషేఖానా' (ధనాగారము) కధికారిగ నియమించెను. కృష్ణదేవరాయలు విజయనగరసామ్రాజ్యము నకుఁ బట్టాభిషిక్తుఁడు గాకపూర్వమె నాగమనాయఁడు తనకు సంతానము గలుగ లేదని పరితపించుచు నూఱుల దేవళ్ళకు మ్రొక్కుచు, పుణ్యయాత్రలు సేవింపసంకల్పించి, కాశీ క్షేత్రమున వెలసియున్న విశ్వేశ్వర దేవుని సందర్శింపవలె ననుమనోనిశ్చయముతో నొకనాఁడు తన మనోవాంఛితమును ప్రభువునకు విన్నవించి యాతని యనుజ్ఞఁ బడసి తనయుద్యోగ భారము నంతయు దన మిత్రుఁడైన రామభద్రనాయనిపైఁ బెట్టి కాశీయాత్రకు బయలు దేఱి వెళ్లెను. అట్లు బయలు దేఱి సురక్షితముగా గొంతకాలమునకుఁ గాశీనగరముఁ బ్రవే శించి గంగను సేవించి గంగాస్నానమువలనఁ బునీతుఁడై విశ్వే శ్వర దేవునికి నమస్కరించి విద్యుక్తవిధానముఁ బూజించి మరలి వచ్చినతరువాత గొంతకాలమునకు నీతనికొక్క కుమా రుఁడు గలిగెను. ఈ కుమారుఁడు విశ్వేశ్వరుని ప్రసాద మునఁ బుట్టినవాఁడను విశ్వాసముతో నీతనికి విశ్వనాథుఁ డని నామకరణముఁ జేసెను. ఈతనికి వయస్సు పెరిఁగిన కొలఁది సుందరాకృతియు దీనితోఁ బాటు దేహబలధీబలములును గుణములు క్రమముగా వర్ధిల్లుచున్నందునఁ దండ్రి సంతోషముతోఁ దగు విద్యనుగూడఁ జెప్పించెను. ఇతని కిరువదియేండ్లు రాకపూర్వమే

నొకనాఁడు చక్రవర్తి కొల్వుకూటమునకుఁ గొనిపోయి యాయన సందర్శనభాగ్యమును లభింపఁజేసి యాయనకుఁ గృతప్రణాముఁ డగు నట్లు ప్రబోధించెను. ఆ సుందరబాలవిగ్రహమునుఁ జూచినతోడనే యతఁ డనేకబలాఢ్యుఁడైన శూరశిఖామణియనియు, బుద్ధిమంతుఁడనియుఁ జక్రవర్తికిఁ దోఁచుటయే గాక రాజకీయపరిజ్ఞానసమర్థుఁడై మున్ముం దితఁడు నభివృద్ధికి రాఁగలఁ డను నూహతట్టి యాతని స్వకీయభృత్యునిగ గ్రహించి తమలపాకులు, వక్కలు నందించు సేవకావృత్తియందు నియోగించెను. ఇట్లు వినయనయభయభక్తులతోడ స్వామిని సేవించుచుఁ దనపుణ్యవిశేషమున నాతనిచిత్త మెప్పుడును తనయందే లీనమగునట్లు ప్రవర్తింపుచుండెను. కృష్ణదేవరాయలు పూర్వదిగ్విజయయాత్రకు బయలు వెడలినప్పుడు విశ్వనాథనాయఁ డాతనితోఁగూడ నుండి తనకు నియమించిన నెట్టిదుస్సాధ్యకార్యములైనను సవలీల శూరశిఖామణులు మెచ్చునట్లుగాఁ జేసి విజయమును గొనుచు సర్వజనసంస్తోత్రమునకుఁ బాత్రుఁడగుచు వచ్చెను. ఈ దండయాత్రలో నీతఁడు చూపిన పౌరుషపరాక్రమములే 1520 వ సంవత్సరమున రాయచూరుదండయాత్రలో నొక సేనానిగఁ బాల్గొనుట సంభవింపఁజేసెను.

కృష్ణదేవరాయలవారు కటకము మొదలుకొని కన్యాకుమారివఱకు దేశము లోఁబఱచుకొని విజయనగరసామ్రాజ్యమును నవక్రపరాక్రమముతో నేలుచు సుఖసత్కావ్యవినోదములతో విజయనగరమునఁ బ్రొద్దుపుచ్చుచున్న కడపటి

కాలమున నొక వింతసమాచారము౯ దెలియవచ్చెను. చిరకాలమునుండి దక్షిణహిందూదేశమున సుప్రసిద్ధములగు చోళపాండ్యరాజ్యములవారు తమలోఁ దా మైకమత్యము లేక నిరంతరము పోరాడుకొనుచున్నను దమస్వాతంత్ర్యమునుఁ గోల్పోవక పదునాలుగవశతాబ్దినడుమ నెట్లెటో నిల్పుకొనుచు వచ్చిరి గాని యా శతాబ్ది మొదట తురకలదాడికి నిలువఁజాలక తమ స్వాతంత్ర్యమును గోల్పోయిరి. నాఁటితోఁ బ్రాచీన వైభవలక్ష్మి యును దొలఁగిపోయినది. కాని యాశతాబ్దిమధ్యమున విజయనగరిసామ్రాజ్యమునుఁ బరిపాలించు సంగవంశీయులైనరాజు లాతురకలను జయించి యారాజ్యములు రెంటిని తమ సామ్రాజ్యమునఁ గలుపుకొన్నవారగుటచేతను, ఆరాజ్యములకు హక్కుదారు లయినపూర్వరాజవంశీయులనే రాజులనుగా నియమించి వారివలనఁ గప్పములఁ గొనుచుండిరి. అట్లే కృష్ణదేవరాయలకాలమునాఁటివఱకు జరుగుచు వచ్చెను. వీని కడపటికాలమున మధురాపురము రాజధానిగఁ బాండ్యదేశము నేలుచున్న చంద్రశేఖరపాండ్యుని పైనండెత్తి తంజాపురము రాజధానిగఁ జోళరాజ్యము నేలు వీరశేఖరచోళుఁడు పాండ్యుని జయించి వానిరాజ్య మాక్రమించి వానిని రాజ్యమునుండి వెడలఁగొట్టి తానే రెండు రాజ్యములను బరిపాలనముసేయ సమకట్టెను. అట్లు రాజ్యమునుఁ బోగొట్టుకొన్నవాఁడై చంద్రశేఖరపాండ్యుఁడు విజయనగరమునకుఁ బాఱివచ్చి రాయలపాదములను దన కన్నీటిధార

తోఁ దనుపుమఁ దన దౌర్భాగ్యదశ నంతయు నెఱుఁగఁజెప్పె "ఓ మహాప్రభూ! సార్వభౌమా! 'దుర్బలస్య బలం రాజా' యను న్యాయము మీ కెఱుఁగనిది కాదు; మాకు దిక్కు మీరు గాక యన్యులు గారు; ఏమి సాహసము! యని మొఱలిడెను. వీని మొఱల నాలించి రాజులు జాలిగొని కోపోద్దీపితమానసుఁడై తన 'ఖోషేఖానా' కధికారి యైన నాగమనాయని రప్పించి వింటివా వీరశేఖరుని దుండగము? నీవు సామాన్యుఁడ గాదని యుత్సాహభావముతోఁ దిరస్కరించి బలాత్కారముగా పాండ్యరాజ్యము నొడిసిపట్టి చంద్రశేఖరపాండ్యుని సాగనంపి రాజ్యము తా నేలుచున్నవాఁడఁట! నీవు తక్షణమ మా యాజ్ఞ శిరసావహించి తగుసైన్యముతోఁ బోయి యా దుండగీని శిక్షించి నీ రాజ్యమును వీని కిప్పించి చోళరాజ్యమును మాకుఁ బ్రతినిధిపాలకునిగా మఱియొకరిని నియమించి సామ్రాజ్యమునకుఁ జెల్లింపవలసిన కప్పములను, దారిబత్తెములు నీకగు వ్యయము నంతయు రాఁబట్టి రాజ్యమున శాంతి నెలకొల్ప రావలయునని యాజ్ఞ చేసెను. అపుడు సార్వభౌముని యాజ్ఞ శిరసావహించి నాగమనాయఁడు చంద్రశేఖరపాండ్యుని వెంటఁగొని రెండువేలయాశ్వికులను, ఆఱువేలపదాతులను దోడుచేసికొని పాండ్యరాజ్యముపై దండయాత్ర వెడలెను. అట్లుత నాగమనాయఁడు తంజాపురికిఁ బోయి వీరశేఖరచోళుని నోడించి వానిని శిక్షించి వాని రాజ్యమును దాను వశపఱచుకొని మధురాపురముపైకి పోయి

చోడునితాఁగాలనుఁ దఱుమఁగొట్టి యారాజ్యమునుఁ దానే వశపఱచుకొని రాజులయాజ్ఞ నుల్లంఘించి చంద్రశేఖర పాండ్యునికి రాజ్యము నొసంగక రెండురాజ్యములను తానుఁ దానే పరిపాలనము సేయుచుండెను. అంత నాగమనాయకుని చర్య కచ్చెరువందుచు చేయునదిలేక నిరుత్సాహుఁడై పాండ్యుఁడు మరల విజయనగరమున కేతెంచి రాయలకు [illegible] వద్వృత్తాంతము నివేదించెను.

అంతట రాజు లాశ్చర్యమునుబొంది "ఇది యేమి చిత్రముగా నున్నది! నీవు మా యాజ్ఞను నుల్లంఘించి పాండ్యునిరాజ్యము పాండ్యునికీక నీవే యాక్రమించి పరిపాలించుచున్నావు. ఇట్లు చేయుమని నీకాజ్ఞ నొసంగి యుంటిమా లేదే! ఈ యాజ్ఞాపత్రమునుఁ జూచికొన్నవెంటనే పాండ్యరాజ్యమును పాండ్యుని కిచ్చివేసి మాసన్నిధానమునకు రావలసినది." అని యొక యాజ్ఞాపత్రమును వ్రాయించి పంపించెను.

ఇట్లు పంపించిన యాజ్ఞాపత్రమును చదివించుకొని విని మరల తా నీక్రింది విజ్ఞప్తిని బంపుకొనియెను.

"దేవరవారియాజ్ఞ నుల్లంఘించుటకు నే నెంతవాఁడను; నావిషయమై దేవరవారికి విన్నవింపఁబడిన విషయము లన్నియు సత్యములు గావు; నేను పాండ్యరాజ్యముఁ జేకొన్నప్పటికి రాజ్యమంతయు నరాజకమై యుండెను. అంతకుఁబూర్వము చంద్రశేఖరపాండ్యుఁడు రాజ్యముచేయునప్పుడు కూడ నరాజకముగనే

యుండెనఁట! రాజ్యమరాజకముగ నుండుటచేతనే వీరశేఖర చోళుఁడీ రాజ్యము నాక్రమించెను. ఇందుకుఁ గారణము పూర్వపురాజునకుఁ గనినపుత్త్రుఁడుగాక యుంపుడుగత్తె పుత్త్రుఁ డగుటవలన నీరాజ్యమునందలి ప్రభువులును, ప్రజలును వానిని రాజుగ నంగీకరింపక నలుప్రక్కల స్వాతంత్ర్యసీమల నేర్పాటుచేసికొని పాలన సేయుచుండిరి. ఈ కారణమున వీరశేఖర చోళుఁడు మంచిసమయము దొరికెనని వీనిపై దండెత్తి వచ్చి యీరాజ్యము నాక్రమించి వీని నావలకుఁ బాఱఁదోలినవాఁడు. నేను నా దేశములోని యరాజకము నడఁచి నా స్వంతద్రవ్యము వెచ్చించి రాజ్యమునంతయు స్వాధీనపరచుకొని దేశమున శాంతిని నెలకొల్పి కొంతకాలమునకున దేశము నన్ను రాజునుగాఁ గోరెను, ఇందుకై నేను వెచ్చించిన ద్రవ్యమును మరల రాబట్టుకొనుటకును రెండురాజ్యములను నేనే పరిపాలింపఁగోరుచు నీ దేశమున నిలిచియున్నాను గాని మఱి యితర కారణముచేతఁ గాదు. నీకీ రాజ్యము నొప్పగించి నను సామ్రాజ్యమును బరిపాలించుటకై యిష్టము లేదు. నుంగల దేశము నరాజకము పాల్పడనీయుటయేగాక కష్టము గూర్చుకొనఁ బడ్డిపుడుపయోగించుచున్న ద్రవ్యమును గోల్పోవలసివచ్చును. పత్త మ్రాజ్యమునకు సామ్రాజ్యమునకు ద్రవ్యనష్టము గూడ సంభవించును. ఈ పాండ్యరాజ్య మరాజకముగ నుండినఁ దక్షిణ రాజ్యములన్నియు నరాజకములై చెడిపోఁగలవు. అప్పుడు సామ్రాజ్యభారము దుర్భరమై కోటలోఁ దుసిమినఁ బోగలి

గినదానిని గొడ్డళ్ళతోఁ దునుమవలసివచ్చును. మహాప్రభూ! నేను చేసినద్రోహ మేమియును లేదు. నే నింతవఱకు నాజీవితము సామ్రాజ్యసేవయందే గడిపి కష్టపడి యున్న వాఁడను గావునఁ గొంతకాలమయిన సుఖపడ నభిలషించుట తగదా? ఈరాజ్యాభివృద్ధికై నా ద్రవ్యమంతయు వెచ్చఁ బెట్టియున్నాను గనుక నాద్రవ్యమును రాఁబట్టుకొనునంతవఱకు నిచటనేయుండి సామ్రాజ్యమున కేవిధమయిన [illegible]యుఁ ద్రవ్యనష్టము గలుగకుండఁ బరిపాలనము చేసి నేను జేయవలసినకార్యముల నన్నిటిని నెఱవేర్చుకొని దేవసాన్నిధ్యమునకు దేవరవారి యాజ్ఞాప్రకారము వచ్చుచున్నాను. ఇప్పుడే దేశమును విడిచి వత్తునేని నా ద్రవ్యమునంతయు నేను గోల్పోవుటమాత్రమె గాదు. ఈ దేశమంతయు నరాజకమై యల్లకల్లోలము గాఁ గలదు. తరువాత దేవర చిత్తమునచ్చినట్లు గావింపుఁడు."

ఈవిజ్ఞాపనముఁ జదువుకొన్న మీఁదట కృష్ణదేవరాయలు తోకఁ ద్రొక్కఁబడిన త్రాఁచువలె లేచి "ఔరా! నాగమనాయఁ డెంతపని చేసెను. నమ్మించి స్వామిద్రోహము సేయఁ గడంగెను; ఇఁక నేల వీని మన్నింపవలయును; ఈద్రోహి తలఁబట్టి యీడ్చుకొని రాఁ గలిగినవీరపురుషుఁ డెవ్వఁడయిన నీ దర్బారులో నుండెనా యని ప్రశ్నించుచుఁ గొల్వుకూటము నంతయుఁ దేఱిపాఱఁజూచెను. అందఱు నివ్వెఱపడి చూచుచుండ నాగమనాయనికుమారుఁడే విశ్వనాథనాయఁడు నుద్యు

గలేది 'అహో! మన ప్రభూ! దేవరవారియుత్తరవైనయె డల నిప్పుడేపోయి నాగమనాయనిఁ గొనివచ్చుచున్నా' నని తడవుసేయక ప్రత్యుత్తర మిచ్చెను. సభ్యులెల్లను విశ్వనాథ నాయకుని ధైర్యసాహసముల కబ్బురపడసాగిరి. "ఓహో! నాగమ నాయని కుమారుఁడవా! ఇదే సందుగాఁ జేసికొని నీతండ్రిని నీవు గలియఁగోరి మాయాజ్ఞ నడుగుచున్నావా!' అని యధిక్షేపిం చెను. అంత విశ్వనాథనాయకుఁడు "దేవర వారిసొమ్ము తినుచున్న నాకు దేవరవారికార్యము ప్రధానముగాని నాకు తండ్రియెక్కు- వకాదు." అని ప్రత్యుత్తరము పలికెను. రాయలచ్చెరువందుచు మాఱుపల్కక మౌనము వహించెను. అంత నతని వచనమే యంగీకారసూచనగా గ్రహించి రాయల రాణువ తోడ్పాటుగొనక తనస్వాధీనమున నున్నసైన్యమునే గొని తనప్రతిజ్ఞ తీర్చుకొనుటకై పాండ్యరాజ్యమీఁదికిఁ బో యెను. అట్లు విశ్వనాథనాయకుఁడు మధురాపురము సమీప మునకుఁ బోయి యొక విశాలమైనప్రదేశమున దండు విడిసి తన తండ్రి కిట్లు జాబు వ్రాసి పంపెను.

"మీరు రాయలవారి యుత్తరువును దిరస్కరించి స్వతంత్రముగాఁ బ్రవర్తించుచున్నారు. మిమ్ములను తల గొట్టి తెమ్మని యుత్తరు వైనది. అయిన నేమాయెను. ఇంత టనైన నుపేక్ష వహింపక పాండ్యుని పాండ్యరాజ్యమునకుఁ బట్టముగట్టి మీరు రాయలవారి సాన్నిధ్యమునకు వచ్చిన యెడల నాచేతఁ జెప్పవలసినవి నయముగాఁ జెప్పి వారి యాగ్రహ మునుండి రక్షించుటకు ప్రయత్నింతును రండు."

ఈ జాబు అందినవెంటనే నాగమనాయఁడు పశ్చాత్తాపమును జెంది కుమారునికి రాయలయెడఁగల భక్తివిశ్వాసములుఁ దలపోసి తనలోఁ దాను మెచ్చుకొనుచు నిట్లు ప్రత్యుత్తర మంపెను.

"కుమారా! నావలె నీవును సామ్రాజ్యమునకు శత్రువులగువారిని నాశించి సామ్రాజ్యమును నిస్తరింపఁ జేసినావు. రెండుతరములు ఆ సామ్రాజ్యము [illegible] బడినప్పుడు నిలువఁబెట్టినాము. నీ వెట్టియుపకారము చేసినను దాసివలనఁ గలిగిన కుసంత నన్నుఁగూడఁ [illegible] గదా! రాయలు మనపట్ల విశ్వాసముగలవాఁడు [illegible] ఆంధ్రరాజ్యమును నొక దాసీపుత్రుఁ డనుభవించిన [illegible] నకుఁ గలిగెడు లాభమేమి? మన మనుభవించినఁ గలిగెడు నష్టమేమి? నేను విశ్వేశ్వరుని గూర్చి తపస్సు చేసి నిన్నుఁ గంటి. ఆ దేవుని పేరె నీకు పెట్టియున్నాను. నీ వొక్కఁడవే నా కుమారుఁడవు. నాకింకెందరు యున్నారు? ఈ రాజ్యనిర్మాణమంతయు నీ కొఱకేగాని నా నిమిత్త మెంతమాత్రమును గాదు. నీవు రాయలను విడిచి నా కొసఁగనుము.

ఈ ప్రత్యుత్తరమును జదువుకొని విశ్వనాథనాయఁడు మరల యిట్లు సమాచార మంపెను.

"మీరు చేయునది స్వామిద్రోహము. మిమ్ము నమ్మి సమస్త భారము మీ పైని పెట్టిన ప్రభువును మోసపుచ్చి రాజ్యముఁ గట్టుకొను ద్రోహం నాకు తండ్రియని సహించి యపకీర్తి భరిం

పంజాలను. మీరు నాకు తండ్రి గాదు. నేను మీకుమారుండను గాను. మీరు సంపాదించిన రాజ్యముతో నాకుఁ బని లేదు. నా మాట విని మీరు నాతోడ వచ్చెదరా మీకును నాకును శ్రేయస్సు కలుగును. మీ ప్రాణములకు భయము లేకుండఁ జేసికొన వచ్చును. ఒకవేళ మీరు యుద్ధమునకే సంసిద్ధులయిన యెడల మీకు దైవము జయము సమకూర్పఁడు. ఏవిధముననైన నా ప్రతిజ్ఞను నేను నెఱవేర్చుకొని పోదునుగాని మీరు తండ్రు లని మన్నించి విడిచిపెట్టువాఁడను గా నని తెలిసికొని మాటి ముందుకు సాగుడు. మిమ్మును సజీవముగ రాజులవారి సాన్నిధ్యమునకుఁ గొనిపోవుటయే నేను సకలసామ్రాజ్య మేలుటగా భావించుకొనువాఁడను."

ఇట్టి పల్కులు చెవి సోకఁగా నాగమనాయఁడు కటకటంబడుచు 'ఆహా! నాదురదృష్టము! పుత్త్రభిక్ష పెట్టుమని విశ్వనాథునిఁగూర్చి తపస్సు చేసియుండు నా మహాదేవుఁడు తన్నె కత్తిచేసిట్టి కుమారునిఁ బ్రసాదించెగదా' యని దుఃఖించి తుదకు ధైర్యము తెచ్చుకొని 'ఇట్టికొడుకు బ్రదికియుండియుఁ జచ్చినవానితో సమానుఁడే' యని తలపోసి యెట్టకేలకు నర్జునుఁడు బభ్రువాహనునితోఁ బోరాడినవిధమును స్మరించి వానితో యుద్ధముచేయుటకే నిశ్చయించుకొని రాజునకు మ్రొక్కికొని యుద్ధసన్నద్ధుఁ డయ్యెను. ఈ రీతిగాఁ దండ్రికిఁ గొడుకునకు మహాభయంకరమైన యుద్ధము జరిగెను. ఇట్లు మహాఘోరముగా జరుగు సంకులసంగ్రామమున వృద్ధసేనాని నాగమనాయఁడు పట్టువడి విశ్వనాథనాయుని కడకుఁ గొనిపోఁబడియెను.

అప్పుడు కుమారుఁడు తన తండ్రి సజీవుఁడై యుండఁ బెట్టినదుట తన యదృష్టముగా భావించి సింహాసనముతో నతని నొక యేనుఁగుమీఁద నెక్కించి పట్టణమెల్లను తనపారాకటాయించి విజయనగరమునకుఁ గొనిపోయెను. తద్వృత్తాంతమును బూసగ్రుచ్చినట్లుగ నొక జాబులో లిఖించి ముందుగా నాలేఖను రాయలవారికిఁ బంపించెను. కృష్ణదేవరాయలవా రాలేఖను గాంచి యపరిమితసంతోషమును బొంది యానాఁడు సేనానాయకుల నెల్లరను రప్పించి వారలతో నిట్లు పలికెను.

"విశ్వనాథనాయకుఁడు స్వామికార్యము నెట్లు నిర్వహించుకొని తనప్రతిజ్ఞను మఱియొక తనతండ్రిని సజీవునిగాఁ జెఱపట్టి దర్బారునకుఁ గొనివచ్చుచున్నాఁడో వింటిరా! నాఁడు మీ రెల్లరును సంగమనాయకునిఁ జెఱపట్టి యీ మహాకార్యము నిర్వహించు శక్తి చాలదనివారని చెప్పఁగా యువకుఁడగు విశ్వనాథనాయకుఁడు తాను నిర్వహించెదనని లేచినప్పుడు మీతోఁ దండఅపహాసములకుఁ బాత్రుఁడు కాలేదా! ఇతనికులప్రశంస యెందుకు! మాకే సంతోషము కలిగినది. ఇదిగో నేఁ డితఁడు నాకు వ్రాసి పంపించినజాబు".

అని యాజాబును దనకొల్వుకూటమున నున్నవారి కెల్లరకుఁ దెలియునట్లుగాఁ జదివింపఁ జేసెను. ఎల్లవా రాశ్చర్యనిమగ్నులైరి. ఇతఁడు మనుష్యమాత్రుఁడుగాఁ గన్పట్టఁడు. కేవలము విశ్వనాథుఁ డీరూపమున నవతరించి

యుండఁబోలు" నని బహువిధములు పొగడి [illegible]
చిరి. కృష్ణదేవరాయలవారు [illegible] [illegible]
యుచితబహుమతులు యొసఁగి ప్రధానితో "మంత్రీ! [illegible] [illegible]
నకు నేలిక నై యుండు నేను [illegible] [illegible]
సంభవించును? మీ సామ్రాజ్యసింహాసనములు. [illegible] [illegible]
లలోఁ బరిగణింపఁ దగినవాఁడను గాను. ఇట్టి [illegible] [illegible]
దున్న వీరిని సత్కరింప సామర్థ్యమును [illegible] [illegible]
మహాపురుషునిచేత నాకుఁ [illegible] [illegible] [illegible]
వముగాఁ గన్పట్టుచున్నది. అతని శిష్యుఁడైన [illegible] [illegible]
నాతో సమానముగాఁ గూర్చుండుటకుఁ దగినవాఁడు [illegible] [illegible]
నకు దృఢముగాఁ దోఁచుచున్నది." అని కృష్ణరాయలు [illegible]
బలికెను. అంత సభవారు [illegible] ఏకగ్రీవముగాఁ బలికిరి.

"స్వామీ! విద్యారణ్యులవారు [illegible] [illegible]
నాఁడు తండ్రితో నేకస్థానమున [illegible] [illegible]
యుండును. అప్పుడు నాతని మానము [illegible] [illegible]
గాకయుండును. అట్టి [illegible] [illegible] [illegible]
విద్యాపాత్రులై స్వామిత్వమును [illegible] [illegible]
చున్నారు. ఈ కలికాలమున [illegible] [illegible] [illegible]
జాలము, కనఁజాలము. [illegible] [illegible]
దివ్య గలుగుచున్నది. దేవరవారు [illegible] [illegible]
[illegible] [illegible] గలరు. దేవరచిత్తము [illegible]
గావింపుఁడు."

ఇట్టి సంభాషణము జరిగిన వెనుకఁ బదినిమిషములకు విశ్వనాథనాయఁడు స్వసైన్యములతో విజయనగరముఁ బ్రవేశించి తనతండ్రి యైన నాగమనాయనిఁ గొనివచ్చి రాయలవారి యెదుట నిలువం బెట్టెను.

అపుడు కృష్ణదేవరాయలవారు నాగమనాయనిం జూచి మందహాసము సేయుచు 'ఓయీ నాగమనాయఁడా! నీవు నా స్వామిభక్తిపరాయణులలో నగ్రగణ్యుఁడవని నేను విశ్వసించి చంద్రశేఖరపాండ్యుని రాజ్యము వీరశేఖరచోళుఁడు ఆక్రమించినందున వానిజయించి పాండ్యరాజ్యమును చంద్రశేఖరపాండ్యున కొసంగి పాండ్యరాజ్యమున శాంతి నెలకొల్పి [illegible] క్షేమ మాస్థాపింప విశ్వాసఘాతకుఁడవై పాండ్యరాజ్యమును పాండ్యునికీక చోళపాండ్యరాజ్యముల రెంటిని నాక్రమించి నీవే యేలుటకుఁ బ్రారంభించి మాకిట్టి కష్టముఁ బ్రాప్తింపఁజేసినవాడవని విదియేమి నాగమ'యని హెచ్చరించెను.

అంత నాగమనాయఁడు రాయలవారికి కేల్మోడ్చి విన్నవింపఁ గొనియెను.

"స్వామీ! నేను చేసిన మహాపరాధ మేమియు లేదు. మీ తండ్రిగారు పాండ్యరాజ్యమును మా [illegible] కుదునయుంచినారు. అప్పటినుండి పాండ్యరాజ్యమును [illegible] తగిన రాబడి వచ్చుటకై మా స్వంత ద్రవ్యమును [illegible] ప్రయాసపడి నష్టపడియున్నాము. ఇదిగాక యిప్పుడు దేవరవారు [illegible] నుఁగొట్టి పాండ్యరాజునకు రాజ్యమిమ్మని సెలవు దయచేసి

నాఁడు. ఈ మహాకార్యమును నిర్వహించుటకై దేవర వంపినద్రవ్యము చాలక నాస్వంతద్రవ్యమునుకూడ విశేషముగా వ్యయపెట్టి యున్నాను. ఇట్లింతో శ్రమపడి చోళుని జయించి పాండ్యరాజ్యమును పాండ్యునికిచ్చి పట్టాభిషిక్తుని గావింపఁ బూనితిని గాని, చంద్రశేఖరపాండ్యుఁడు నా కడకు వచ్చి ఈ వీరశేఖరచోళుని జయించుట తమ కొక్కరికే సాధ్యపడినదిగాని యితరులకు సాధ్యపడునది కాదు; ఇప్పటికిని రాజ్య మరాజకముగనే యున్నది. చోళుఁడు పాండ్యరాజ్యము జయించినాఁ డనుమాటయె కాని రాజ్యమందలి గ్రామము లన్నియు వానిస్వాధీనమునకు రాలేదు. ఆ కాలమున గ్రామములన్నియు నెట్లు స్వతంత్రములఁ బ్రవర్తించినవో చోళునికాలమునఁగూడ నట్లేస్వతంత్రములనే ప్రవర్తించుచున్నవి. అయినను మహాశత్రువునుఁ గొట్టి రాజ్యమును స్వాధీనపఱచుకొన్నారు. ఇదియె మాకు పదివేలు. నాకు సంతానము లేదు. ఉన్నవారందఱు నుంపుడుకత్తెకొడుకులు. నాజీవ మున్నంతవఱకు మర్యాదగాఁ గాలక్షేపము చేయుట కన్నవస్త్రాదులకు లోపము లేకుండ నిచ్చి నా యీ రాజ్యము నా పగవాఁడైన చోళరాజునకుఁ జెందనీక నా మేలుమాఁదుగా మీరే యీ రాజ్యమునుఁ బరిపాలించుకొనుచుండినఁ జాలు" నని చెప్పియున్నాఁడు. అప్పు డీ రాజ్యాలు రెండు నరాజకముగా నుండియుండుటచేత నా ధనము విశేషముగా వినియోగించి యుద్ధములు సడచి శాంతి నెలకొలిపి

రాఁబడి వృద్ధిచేసి సకలవిషయముల రాజ్యమును బందోబస్తు చేసిన వెనుక తిరుగవచ్చుటకు ఫిర్యాదు చేసికొనుటకు వచ్చినాఁడు." అని యీవర్తమానములను విపులముగా విన్నవించి సత్యమును ప్రకటింపఁజేసెను. అటుపిమ్మట రాయలవారు చంద్రశేఖరపాండ్యుని గాంచి నిజమేమని ప్రశ్నించెను. ఇదంతయు సత్యమే యని యతఁడొప్పుకొనియు మర్యాదగా జీవనము జరపుకొనుటకు భంగము గలిగినది గావున దేశము నాక్రమణచేసికొనవలసి వచ్చినదని మొఱపెట్టుకొనియెను. మొదటనే యిట్టుల చెప్పనైతి వని రాయ లాగ్రహమును పొందియెను. ఏమిచేసినను పాండ్యుని క్షమింపఁజేసి విశ్వనాథనాయఁడు రాయలను బ్రార్థింపఁగా నాతఁడు క్షమించి యూరకుండెను.

"మహాప్రభూ! నే నింత నీపాండ్యరాజ్యమును పరిపాలింపఁజాలనని యూహించి నాగమనాయనిపుత్రుఁడైన యీ విశ్వనాథనాయనికి నారాజ్యమునుఁ బరిపాలించుకొమ్మని వ్రాసి యిచ్చినాను. ఇప్పటికి నామాట తప్పియుండలేదు. ఈ రాజ్యమునకు విశ్వనాథనాయనిగారిని ప్రభువును గావించి పట్టముఁగట్టిన నాకును బరమసంతోషకరమౌ నను" అని చంద్రశేఖరపాండ్యుఁడు రాయలతో విన్నవించుకొనెను.

"తండ్రి యని యించుకయైన సంకోచింపక స్వామికార్యమునుఁ బ్రధానముగాఁ దలంచి చెఱపట్టికొనివచ్చి సమర్పించినవాఁడవు గనుక (నిన్నుఁ జూచి మీనాక్షి)ని క్షమించి

నారము. ఇఁక మీరింటికి పొం" డని రాయలు విశ్వనాథ నాయకుని కుశ్త్తసువు చేసెను. అంత విశ్వనాథనాయకుఁడు తన తండ్రిని చెఱనుండి విడిపించి యింటికిఁ దీసికొనిపోయి 'ఇఁక నేను మీ కుమారుఁడను; మీరు నాకు తండ్రులు; ఇంత పర్యంతము నేను మీకు శత్రువునుగాఁ బ్రవర్తించితిని; నన్ను క్షమింపు'మని శతవిధముల వేఁడికొని తండ్రిగారిని స్నానముచేయించి నూతనవస్త్రములనుఁ గట్టిపెట్టి బ్రాహ్మణ సమారాధనములను, దానధర్మములను గావించి సుఖముగా నుండునటుల చేసెను.

ఇటులు సుఖసంతుష్టుఁడైయుండి యొకనాఁడు నాగమ నాయకుఁడు కుమారుని రప్పించి "నీవు రాజ్యము చేయవలయు నను తలంపుతో నింతయెత్తు యెత్తినాను గాని మఱియొకటి గాదు. నాకు రాజ్యకాంక్ష లేదు. ఇంక నేను పరలోక సాధనమును జూచికొనియెదను. ఇంతవఱకు నేను సంపాదించిన ద్రవ్యమంతయు నున్నది. దీనిని తీసికొమ్ము. నీకు రాయలవారు రాజ్యము నిచ్చెదరు. చక్కఁగా నేలుకొమ్ము" అని పలికెను.

అంత నతఁడు "నాయనా! మీరార్జించిన ధనమును మీరే దానధర్మములు చేసికొని మీరే యనుభవింపుఁడు. నా కక్కఱ లేదని ప్రత్యుత్తరము పలికెను. అందుకు సమ్మతింపక నాగమనాయకుఁడు తనపెద్దలు కూడబెట్టిన ధనమును, తా నార్జించినధనమునుఁ గూడఁ జూపించి దానినంతయు నైకొని సద్వినియోగమునకుఁ దెమ్మని కుమారునికి బోధిం

చెను. విశ్వనాథనాయఁ డాధనము సంతయుఁ గాంచి యే శ్రీశుఁ డింత ధనమార్జింపఁగలిగెనా యనియాశ్చర్యముఁ జెందెను.

ఇట్లాశ్చర్యపడుచున్న నృపాలుని జూచి 'పుత్రకా! ఈ మధురానగరము నాకిష్టదైవములగు మీనాక్షీసుందరేశ్వరులకు నిలయమై దివ్యస్థలముగాఁ బేరుగాంచి యున్నది. ఒకనాఁడా మీనాక్షీదేవి నాకు స్వప్నములోఁ గానుపించి నీకుమారుఁడు విశ్వనాథనాయఁడు నా సన్నిధానమునుండి యీమధురారాజ్యమునంతయు నేలుటకు సమర్థుఁడయి యుండు నని చెప్పి యున్నది. ఈ ద్రవ్యమునంతయుఁ దక్షిణాపథమునందున్న దేశములోని దేవస్థానములకును, తీర్థప్రదేశములలోని సత్రముల గట్టుట కాతిథ్యములకును ఇంక ననేకధర్మకార్యములకును వినియోగ పఱచిన యెడల నీకు పరలోకసౌఖ్యము గలుగఁగల దని బహువిధముల బోధించెను. అటుతరువాత రాజులు వారొకనాఁడు విశ్వనాథనాయకుని వారించి, పాండ్యుని రప్పించి పాండ్యునితో నిట్లు ప్రశ్నించెను. "ఓయీ! నీకు సంతానము లేదనియు నుంపుడుకత్తెకును నొక్క కొడుకుమాత్రము గల డనియు, విశ్వనాథనాయనికి రాజ్యమొసంగుట నిశ్చయించి మీ యని చెప్పి యీయనకు పత్రము వ్రాసియిచ్చియున్నా వనియుఁ దెలిసితి మైన నింకొకమాట యడుగుచున్నాము. నీ యభిప్రాయమేమో స్పష్టముగా విప్పి చెప్పుము."

ఇట్లు రాజులు ప్రశ్నించిన వెనువెంటనే చంద్రశేఖరపాండ్యుఁడు వినమ్రుఁడై లేచి సభాసదులెల్లరు విను

చుండఁ దన యభిప్రాయమంతయు విస్పష్ట మగునట్లుగా 'మహా ప్రభూ! ఈ రాజ్యపరిపాలనము నావలన నగునది కాదని నే నెఱుంగుదును; ఒకవేళ నే నీరాజ్యమును కోరినా చోళరాజు నన్నుఁ బ్రాణముతో విడిచిపెట్టువాఁడు కాఁడు; ఇవియుఁగాక మాతండ్రితాతలకు నుంపుడుసంబంధాలవలనఁ బుట్టినవారు శ్రీవిల్లిపుత్తూరు, తెంగాశి, రాచపాళియము మొదలగుస్థలము లలో నున్నవారు; వారు నన్ను తలయెత్తుకొననీరు; నాగమ నాయనివారు సయిత మన్నిస్థలములను సాధింపగలిగినారు. కాని యైమస్థానములను సాధించలేకపోయినారు. ఇంతకు నా పగవాండ్రయిన చోళునకుగాని వీరలకుఁగాని రాజ్యము నొసంగక నాబదులుగా విశ్వనాథనాయనివారే యేలుకొనుట నాకు పరమసంతోషముగా నుండును. ఇప్పుడు విశ్వనాథ నాయనివారు నాతండ్రివంటివాఁడు గాన నన్ను శత్రువుల బాటిపడకుండ సంరక్షింపఁగలఁడు. నాస్థితినిబట్టి గౌరవమర్యాద లకు భంగములేకుండ నన్ను బోషించినఁజాలు' నని విన్న వించుకొనియెను.

కృష్ణదేవరాయలవా రందులకు సమ్మతించి విశ్వనాథ నాయనివారిని గాంచి యిట్లు పలికిరి.

ఇదివరకు నీవు మాకును, మా సామ్రాజ్యమునకును పెక్కులుపకృతులు గావించి యున్నావు. ఇంతియగాక మీ తండ్రిగారు మమ్మును లక్ష్యముసేయక మాయాజ్ఞను నిరాక రించినప్పుడు స్వామికార్యమే పరమ ధర్మమని యెంచి

పట్టి తెచ్చి యెదుటఁ బెట్టి మా యుత్తరువు శిరసావహించితి వని పలికినావు. ఇంత మేలుగావించిన నిన్ను మఱచుట మాకు శ్రేయస్సుగాదు. దైవమును దోడ్పడఁగ. పూర్వము మాకు ఉపకారము చేసి మాదయను సంపాదించుకొన్నప్పుడు కొంత దేశమునకు నిన్నాక పాలకునిగా నియమింతుమని వ్రాఁత ముకూడ చేసియున్నాము. సుఱేటయు నీపాండ్యరాజ్యము నీపరముగానుండి శాంతముగానుండినఁగాని నగరికి 'తోఁదరూ కలు' కూడ రావు. ఇంక నీవు పాండ్యరాజ్యమునకుఁ బోయి దేశమును 'బందోబస్తు'లో నుంచినఁగాని యనుకూలపరిస్థితు లేర్పడఁజాలవు. నీవుతక్షణమపోయి పాండ్యరాజ్యమునకాధిపత్యము వహించి యారాజ్యము నభివృద్ధికిఁ దీసికొనివచ్చుటయేగాక మాసామ్రాజ్యముపట్టున నిదివఱలోవలెనె భక్తివిశ్వాసములు చూపుచు యశస్సు నార్జించుటయె నీకు మేము చేసెడి యుత్తరు"వని చెప్పి గమొప్పించెను. అంతట విశ్వనాథనా యనివారు దుర్గామహాదేవిని వెంటఁగొని దక్షిణమధురాపురమునకు వెడలునపుడు కృష్ణదేవరాయలవారు వారికి బహు సైన్యముల నొసంగి సాగనంపెను. అట్లు విశ్వనాథనాయనివారు క్షేమముతో మధురాపురముఁ జేరినపిమ్మట దేశమంతయుఁ బాడువడి యుండుటయు, కోటలు కొమ్మలు శిథిలావస్థయం దుండుటయు, దేవళములు సంరక్షణము లేక వికలస్థితిఁ జెంది యుండుటయు, రాజ్యమంతయు నడవులతో నల్లుకొనిపోయి దొంగల కాకరమైయుండుటయు, ప్రజలు మానప్రాణధనరక్ష

ణ లేక వ్యథలం బడియుండుటయుఁ గన్నులారఁ గాంచి మిక్కిలి విచారించెను. వీని నన్నిటిని జక్కఁబఱచి రాజ్యమును సౌభాగ్యస్థితికిఁ గొనివచ్చుటకు రాణువలోనిబొక్కసము చాలదని తలపోసి తనతండ్రి యొసంగిన ద్రవ్యమునంతయు నాతనియిష్టానుసారముగా వ్రయపఱచి సఫలీకృతమనోరథుఁ డగుటకు సంకల్పించి మిక్కిలి సమర్థుఁడయిన 'అరియనాథ మొదలారిని ముఖ్యమంత్రిగను, దళవాయిగ నేర్పఱచి కార్యసాధనకుఁ గడంగెను. ఇతఁడు విజయనగరసామ్రాజ్యపక్షమునఁ బ్రతినిధిపాలకుఁడుగ మాత్రమె నియమింపఁబడినవాఁడు గనుక చోళపాండ్యరాజ్యములరెంటిని పాండ్యరాజ్యము పేరిటనే స్వతంత్రుఁడై పరిపాలనముచేసినను విజయనగరసామ్రాజ్యమునకు లోఁబడియె పరిపాలనము చేసినని మనము గ్రహింపవలయును విశ్వనాథనాయఁడు రాజ్యపరిపాలనకు వచ్చినకొలదికాలమునకే చంద్రశేఖరపాండ్యుఁడు మృతిఁబొందెను. విశ్వనాథనాయని వారియాజ్ఞను శిరసావహించి దళవాయి అరియనాథ మొదలారియు, దళవాయి బిసపాకము కేశవప్పనాయఁడు ననువారిరువురును చుట్టునుబురుజులు గలిగి యష్టద్వారములతోనొప్పెడు మధురాపురిదుర్గమును బునర్నిర్మాణముఁ గావించుటయెగాక మీనాక్షీసుందరేశ్వరులకోవిలలను సొగసుగా గట్టించిరి. మధురాపురమునంతయుఁ గలకలలాడుస్థితికిఁ దీసికొనివచ్చిరి. ఇట్టికాలమునఁ గృష్ణదేవరాయలవారు 1530 వ సంవత్సరమున విజయనగరములో స్వర్గస్థుడుకాఁగా నాయని

తమ్ముఁ డచ్యుతదేవరాయలవారు విజయనగరసామ్రాజ్యము నకుఁ బట్టాభిషిక్తులయిరి. అప్పుడాయన తన మఱఁదలి పెనిమిటి యైన చెవ్వప్పనాయనివారిని చోళరాజ్యప్రతినిధిగా నియమించిరి గావున నప్పటినుండియు నా రాజ్యము విశ్వనాథనాయని వారి పరిపాలనమునుండి తొలఁగిపోయెను. రాయలవారి యుత్తరువు ననుసరించి తిరుచునాపల్లె యుత్తరగ్రామములును వల్లము తంజాపురరాజ్యమునకును జేరిపోయినవి. ఆకాలమున తిరుచునాపల్లెకు సమీపమునఁ గావేరినది తీరప్రాంతముల నడవులు బలిసి దొంగలకునికిపట్టులై శ్రీరంగము మున్నగు పుణ్యక్షేత్రమునకు వచ్చుచుండెడు యాత్రికుల కపాయకరములై యుండుటచేత విశ్వనాథనాయనివారియాజ్ఞ ననుసరించి దళవాయి కేశవప్పనాయఁ డా యడవులన్నిటిని భేదింపఁ జేసి దొంగల నిలువరమున్న నాశనము గావించి సంరక్షకభటుల నందందు నెలకొల్పి యాత్రికులకు మానప్రాణధనసంరక్షణము నొసంగెను. ఇంతియేగాక తిరుచునాపల్లెపట్టణము చుట్టును రెండు ప్రాకారములను నిర్మించి వానిప్రక్కను నొక వెడల్పగు నగడ్తమును త్రవ్వించి పురమునకు మంచిరక్షణ కలుగఁజేసెను.

మఱియు విశ్వనాథనాయనివారు శ్రీరంగము, తిరుచునాపల్లె దేవాలయముల విషయమై మిగుల శ్రద్ధవహించి యనేకరీతులుగా వానినభివృద్ధికిఁ దీసికొనివచ్చెను. ఈయన కాలముననే సుందరమైన తెప్పాకుళమను నెడు కోనేరు నిర్మింపఁబడి తిరుచునాపల్లె కొకవినూతనమైనసౌందర్యమును గలుగఁజే

సెను. శ్రీరంగదేవాలయము ననేకనూతనభవనములతో నలంకరింపఁజేసి కన్నులపండువౌనట్లుగా దిద్ది తీర్పరింపఁజేసెను. ఈదేవాలయ రక్షణకొఱకు మూఁడులక్షలవొన్నుల ద్రవ్యమును వెచ్చించెను. ఈప్రాకారములలోపల జనులు నివసించుటకై యనేకగృహములను గట్టించెను. ఇట్లు ప్రధాన దుర్గములను ముఖ్యములయిన దివ్యక్షేత్రములను చక్కపఱచుకొనుటకై విశేషద్రవ్యమును వెచ్చపెట్టి కృతకృత్యుఁడై ప్రజానురాగమును బడయుటయేగాక రాజ్యములో దిరస్కార భావముతో నొప్పెడు ప్రభువంశముల నెల్లర జయించి సరమార్గమునకుఁ గొనివచ్చి రాజ్యము నలుప్రక్కల శాంతి నెకొల్పఁ బూనుకొనియెను. ఇతఁడు రాజ్యభారమును వహించి పరిపాలనము చేయుటకుఁ బ్రారంభించిన కొలదిదినములలోనే చోళరాజ్యమునఁ జోళవంశీయుఁడ నని చెప్పుకొను నొక చోళ సామంతుఁడు కంబము, గూఁడెంగూరుసీమ నాక్రమించుకొని విశ్వనాథనాయకు పరిపాలనమును దిరస్కరించి కప్పమును జెల్లింపక చిక్కులు పెట్టుటకుఁ బ్రారంభించెను. అంతట విశ్వనాథనాయకుఁ డాతని శిక్షించి రాజ్యమును వశపఱచుకొని కప్పము గైకొని రావలసినదిగాఁ దనతండ్రి ప్రియమిత్రుఁడును, భృత్యుఁడుగ నున్న రామభద్రనాయకుని నియమించెను. అతఁ డట్లు తన కార్యమును జయప్రదమగునట్లుగా నిర్వహించుకొని వచ్చినందుకు సంతోషించి విశ్వనాథనాయఁ డాతనికి 'వడగన్టె' యను బిరుదము నొసంగి సన్మానించెను. దక్షిణపాండ్య

దేశమున (తిన్నెవెల్లి మండలము) కాయత్తారునకుఁ జుట్టునుండు దేశమున నైదుగురు సామంతులు పంచపాండ్యులను నామకరణము వహించి విశ్వనాథనాయనివారి పరిపాలన మంగీకరింపక కప్పములు చెల్లింపక దేశమున శాంతిలేకుండఁ జేసి ద్వేషమును బెంచి సరకుగొనక స్వాతంత్రులై విహరింపసాగిరి. వీరలు ప్రాచీన పాండ్యరాజుల సంతతివారలని కొందఱును, చంద్రశేఖరపాండ్యుని ప్రపితామహుని యుంపుడుకత్తెకుఁ బుట్టినవారని మఱికొందఱును వ్రాసియున్నారు గాని వాస్తవచరిత్రము దెలిసికొన సాధ్యము కాదు. కాని వీరలను జయించినఁగాని దక్షిణదేశమున శాంతి నెలకొల్ప సాధ్యముగాక యుండెను. ఈకార్యమును నిర్వహించుటకై విశ్వనాథనాయనివారు 'అరియనాథ మొదలారిని నియోగించెను. ఇతఁడు మొదట సామోపాయముచేత వారలను స్వాధీనపఱచుకొనవలయు నని యనేకవిధములఁ బ్రయత్నించి చూచెను గాని వాని ప్రయత్నము లన్నియు నిష్ఫలములైపోయెను. తెంగాశిలో నుండుపాండ్యులకు తిరువడిరాజ్యాధిపతి యైనభూతల వీరరామవర్మ సమస్త విధములఁ దోడ్పడుచుండుటచేత విశ్వనాథనాయని వారు తిరువడిరాజ్యముపై గూడ దండెత్తవలసి వచ్చెను. అప్పుడీరెండుకార్యములను నిర్వహించుట విశ్వనాథనాయనివారికి దుర్భరమై యీ వృత్తాంతము నంతయు విజయనగర సామ్రాజ్యాధీశ్వరుఁ డయినయచ్యుతదేవరాయలవారికి దూత

మూలముగాఁ దెలియఁజేసెను. పాండ్యులను జయించుట యరియనాథ మొదలారికి సాధ్యపడనందున విశ్వనాథనాయఁడు తానే బహుళసైన్యసమేతుఁడై తెంగాశిపై దండెత్తిపోయి జయింపవలయునని నిశ్చయించుకొనియెను. అచ్యుతదేవరాయలవారు విశ్వనాథనాయనివారు పంపినదూతచే దక్షిణదేశము నందలి రాజకీయపరిస్థితులనన్నిటినిఁ దెలిసికొని యింకను నుపేక్ష సహించి యూరకుండుట ప్రమాదకరమని భావించి యశేషసైన్యములతో తిరువడిరాజ్యముపై దండెత్తివచ్చెను. ఈ సమయమున నీతనికి విశ్వనాథనాయనివారును, నీయనకుమారుఁడు కృష్ణప్పనాయనివారును స్వాగతమిచ్చి బహువిధములుగాఁ దోడుసూపి రాయలవారి మన్ననకుఁ బాత్రులయిరి. అచ్యుతదేవరాయలవారు తిరువడి రాజ్యాధిపతియైన భూతల వీరరామవర్మను యుద్ధములో జయించిరి. అతఁడు విజయనగరసామ్రాజ్యాధీశ్వరునితోఁ బోరాడి నిగ్రహించుట వ్యర్థమని తలంచి సుచీంద్రముకడ సంధి చేసికొని సామ్రాజ్యమునకుఁ జెల్లింపవలసిన కప్పమును జెల్లించి మైత్రికలిగి యుండుట కొప్పుకొనియెను. తెంగాశి పాండ్యులుకూడ విశ్వనాథనాయనివారితోఁ బోరాడలేక యాతనితో సంధిచేసికొని మైత్రి నెఱపవలసినవారయిరి. అచ్యుతదేవరాయలవారు తమకార్యమును సాధించి దేశము స్వస్థతఁ గాంచిన వెనుక విశ్వనాథనాయనివారినే పాండ్యమండలాధీశ్వరునిగా నంగీకరించి యారాజ్యభారము నంతయు వానికి విడిచిపెట్టి విజయనగరమునకు మరలిపోయిరి.

ఇట్లు తెంగాశి పాండ్యులను జయించిన వెనుక విశ్వనాథనాయని వారు తన ప్రధానమంత్రితోఁ గలసి రాజ్యాభివృద్ధి మార్గముల నాలోచించి యందుకుఁ దగినకృషి ప్రారంభించెను. తిన్నెవెల్లి పట్టణమును విస్తరింపఁజేసి యభివృద్ధి పఱచెను. దేవాలయము లను నిర్మించెను. ఎల్ల గ్రామపరిస్థితులఁ బరిశీలనచేసి పరిపాల నము నడుపవలసియుండునో యారీతి నడుపునట్లు గావించెను.

చెఱువులను, కాలువలను త్రవ్వించి తనరాజ్యము నందలి గ్రామాదులలోని వ్యవసాయకులకు భూములనిచ్చియు, ధనము నొసంగియుఁ గృషివ్యాపారము లభివృద్ధి నొందను నటులు మనఃపూర్వక మైనప్రేమను జూపుచుఁ బ్రవర్తిం చెను. అందువలన వ్యవసాయ మభివృద్ధిని గాంచెను. దేశ మునందంతట క్రమమైనశాంతి నెలకొనియును. ఇతనిపరిపాలన మునఁ బ్రజలు సంతృప్తిఁ గాంచిరి. ఈతనిరాజ్యమున కుత్త రమున ఉత్తరాత్తూరు, వలిగొండపురములును, దక్షిణమునఁ గన్యాకుమారియు, పశ్చిమభాగమున కోయంబత్తూరు, ఈ రోడు, ధారాపురము, సేలమునై, తూర్పున సముద్రమును రామేశ్వరమును సరిహద్దులుగా నేర్పడి రాజ్యము వ్యాప్తిఁ జెంది యుండెను. అనఁగా నిప్పటిమండలము లగు మధుర, రామనాథము, తిన్నెవెల్లి, తిరుచునాపల్లి, కోయంబత్తూరు, సేలము, నా కాలమున విశ్వనాథనాయని పాండ్యరాజ్యముగా నుండె నని చెప్పఁదగును. విజయనగరసామ్రాజ్యమువారి పదు నాఱవశతాబ్దిలోని శాసనములన్నియు నీమండలములలోఁ

గానుపించుచున్నవి. ఈమండలములుగాక తిరువనంతపురి (ట్రావెన్కూరు) రాజ్యములోని కొంతప్రదేశముగూడ నీతని రాజ్యమునఁ జేరియుండెను.

అప్పటి దేశకాలపాత్రస్థితుల ననుసరించి పరిపాలన సౌష్ఠవమునకుఁగాను విశ్వనాథనాయఁ డొక నూతనపరిపాలనా పద్ధతి నవలంబింపవలసివచ్చెను. ప్రభువర్గములోఁ బ్రాచీనపాండ్య రాజుల సామంతులుగనుండిన వారిసంతతివారలుగలరు. వారల గౌరవమర్యాదలఁ గాపాడవలసి యుండెను. ఉద్యోగాపేక్షవలన నేమి, తురకలవలన నెట్టిహానియుఁ బొరయకుండ రక్షించుకొనఁ గోరియైన నేమి యుత్తరము నుండివచ్చిన నాయకులు కొందఱు గలరు. తనకును, తనరాజ్యమునకును నధికముగాఁ దోడ్పడి సేవ చేసినప్రభువర్గమువారుగలరు. వీరలెల్లరు నైకమత్యముగలిగి తనకును, తన రాజ్యాంగమునకును, సకలసామ్రాజ్యమునకును దగువిధిని దోడ్పడునట్లుగా వీరలకెల్లరకును దనరాజ్యాంగమునందు జీవనోపాధులు గల్పింపవలసియుండెను. దేశమునందలి వ్యవసాయపద్ధతులు గడుహీనస్థితియం దుండుటచేత భూమి బంజరుగానుండి యధికభాగ మడవులచే నావరించుకొనఁబడియుండెను. ఇందువలన దేశప్రజల క్షేమసౌకర్యములకు భంగము గలుగుచుండెను. దీనిసంతయును చక్కఁబఱుపవలెనన్న రాజ్యాంగప్రభుత్వము సామంతప్రభువర్గమువారికి స్వతంత్రాధికారము నెక్కువగా నొసంగినఁగాని సాధ్యమగునది కాదు. అందువలన విశ్వనాథనాయకుఁ డొక నూతనవిధానమున రాజ్యాంగనిర్మా

ణమును గావించెను. దీనినే పాళెయము పద్ధతి యందురు. ఒక్కొక్క పాళెయమున కొక్కొక్క యధికారి యుండును. వీరిని పాళెగాండ్రందురు. ఇట్లు నాయనివారు తనరాజ్యము నంతయు డెబ్బదిరెండుపాళెయములుగా విభాగించి డెబ్బది యిర్వురునాయకుల కొసంగెను. ఈపాళెయములయందు పాళెగాండ్రకుమాత్రమెగాక వీరిసంతతివారికి వారసత్వాధికార ముండవలయు నని శాసించెను. రాజ్యాంగమునందు రాజున కెట్టియధికారముండునో యాపాళెయములందు పాళెగాండ్రకును నట్టిస్వాతంత్ర్యాధికార మిచ్చెను. ఎచ్చుతగ్గుభేదముల ననుసరించి యీపాళెగాండ్రందఱు ప్రధానప్రభుత్వము లేక కేంద్రప్రభుత్వమునకుఁ గప్పములు గట్టుచుండవలయును. యుద్ధములు తటస్థించినపుడు వీరలు తమసైన్యములతో రాజ్యాంగమునకుఁ దోడ్పడవలయును. మఱియును శత్రువులచే మధురాపురదుర్గము ముట్టడింపఁబడినపు డొక్కొక్కదుర్గమును సంరక్షించుటకు నొక్కొక్క పాళెగాఁడు బద్ధుఁడై యుండవలయును. ఇట్టి నిబంధనలతో నీ పాళెగాండ్రపద్ధతి యారాజ్యాంగమునకుఁ దేఁబడినది. అయ్యది కాలపరిస్థితులకు దగియుండి యుపయుక్తముగా నుండెను గాని తరువాత నాపద్ధతి యనర్థదాయకముగాఁ బరిణమించెను. అయినను నిట్టిపద్ధతి నవలంబించుటవలన విశ్వనాథనాయనివారు తన పరిపాలనమునకుఁ గల యడ్డంకుల నన్నిటిని సరికట్టి స్వేచ్ఛగాఁ బరిపాలింపసాగెను. ఈ పాళెగాండ్రు తమరాఁబడిలో మూఁడవ

వంతు కప్పముక్రింద రాజ్యాంగమునకుఁ జెల్లించుచుండిరి. యుద్ధకాలములందుఁ దమ ప్రభువాజ్ఞమైనయెడల మఱియొక మూఁడవ వంతు రాఁబడి సైన్యముల క్రిందను వినియోగించి వారికిఁ దోడ్పడుచుండిరి. తక్కిన రాఁబడిని వారు స్వేచ్ఛగా ననుభవింపుచుండిరి. రాజ్యాంగమునం దీపద్ధతు లవలంబించుటవలన పాళెగాండ్రందఱును విశ్వనాథనాయనివారిపట్ల భక్తివిశ్వాసములతోఁ బ్రవర్తింపఁ గలిగిరి. ఒక్కొక్కప్పుడు రాజ్యాంగమునకు నెక్కువ సేవచేయఁగలిగిన పాళెగాండ్రకు విశ్వనాథనాయనివారు వారి కప్పములను గొనకయె వారలకు బహుమానములుగా విడిచిపెట్టుచుండెను. ఇతఁడు తనపాళయగాండ్రతోసహా విజయనగరసామ్రాజ్యమునకుఁ దోడ్పడుచు భక్తివిశ్వాసములతో సేవించుటచే నచ్యుతదేవరాయలవారి కాలముననుగాని సదాశివదేవరాయలవారి కాలముననుగాని వారి యాగ్రహమునకుఁ బాత్రుఁడు గాక యూర్థ్వ మర్యాదలకు భంగము లేకుండఁ దన పదవిని జక్కఁగాఁ గాపాడుకొనఁ గలిగియుండెను.

ఇతఁ డత్యంత బాహుబలాఢ్యుఁ డని తెలుపుటకుఁ గాఁబోలు స్థానిక చరిత్రములయం దతిచిత్రము లగు కథలు కొన్ని వక్కాణింపఁబడి యున్నవి. అట్టివానిలో నొక్కకథను మాత్రము చదువరుల వినోదార్థ మింపుఁ దెలుపుచున్నారము.

పాండ్యరాజ్యమునకుఁ దామే హక్కుదారులమని తొలుదొల్త విశ్వనాథనాయనివారిని నెదుర్కొని పోరాడినవారు

తెంగాశి పాండ్యులని యింతకుఁ బూర్వము తెలిసికొనియున్న వారము. తెంగాశి పాండ్యులైదుగురు వీరు పంచపాండ్యులని పరఁగినవారు. పంచపాండ్యులనునది ప్రాచీనకాలమునుండి వ్యవహరింపఁబడుచున్న సమానపదముకాని నేఁడు క్రొత్తగ సృజింపఁబడినది కాదు. వీరిలోఁ బరాక్రమశాలియైన పెరుమాళ్లనునతఁడు ప్రముఖుఁడుగా నుండెను. వీనికి కులశేఖరదేవుఁడను నామాంతరము గలదు. ఇతఁడు 1543 వ సంవత్సరమున తెంగాశిలోఁ బట్టము గట్టుకొనియెను. ఇతఁడే విశ్వనాథనాయనివారిని ప్రతిఘటించి నిలిచినవాఁడు. తక్కినవారు వీనికిఁ దోడ్పడిరి. వీరి ప్రతిఘటన వృత్తాంతమును తెలిసికొని విశ్వనాథనాయనివారు వీరినిజయించుటకై తమ దళవాయఁడుగా 'అరియనాథ మొదలారి'నిఁ గొప్పసైన్యముతోఁ బంపించెను. అప్పుడు తెంగాశి పాండ్యులకును, విశ్వనాథనాయనివారి సైన్యములకును బెనుపోరాటము జరిగి ఘోర యుద్ధములోఁ దుదకు యరియనాథ మొదలారి వారిని జయింపలేక యవమానముతో మధురాపురమునకుఁ బాఱివచ్చి తన ప్రభువునకు తలవంపులు గొని తెచ్చెను.

అట్టి తలవంపులను విశ్వనాథనాయనివారు భరింప జాలక రెండవమారు తానే మహాసైన్యముతో దండెత్తిపోయి వారల దుర్గమును ముట్టడించి యాఱుమాసములవఱకు ఘోర ప్రయత్నములు గావించినను దుర్గము స్వాధీనముకాకపోవుటయే గాక యుభయసైన్యములును నాశనమునొందుచుండుట గన్నులారగాంచెను.

'అయ్యో! నాయొక్కనిలాభమునిమిత్త మెన్నోకుటుంబములు దిక్కులేక దుఃఖభాజనము లగుచున్నవి. ఒక్కనిసంతృప్తికై పెక్కుకుటుంబములను దుఃఖపరంపరలలో ముంచి త్రిప్పుచుట ధర్మముగాఁ గన్పట్టుచుండలేదు' అని తలపోసి పశ్చాత్తాపమును దెలుపుచు నీ క్రింది జాబును వ్రాసి యొక దూతచేఁ దనప్రతిపక్షులకుఁ బంపెను.

"మీరైదుగురు, నేనొక్కఁడను. మననిమిత్తమై ప్రజలు దుఃఖపరంపరల పాలగుచున్నారు. అట్లు జరుగరాదు. మనము యుద్ధములను జాలించి మనసైన్యములను దూరముగా నిలిపి పోరాటముడిగించి యుభయపక్షసైన్యములనడుమ నొక శిలాస్తంభమునాఁటి మీరైదుగురును నాయొక్కనితో ద్వంద్వయుద్ధమునకుఁ గడంగవలసినది. మీరు జయించిరా యీరాజ్యమును గైకొనుఁడు. నేను జయింతునా మీరీరాజ్యమును విడిచి కట్టుపుట్టములతో మాత్రమె పోవలయుఁ గాఁడు. ఈ ప్రకారము మనము దైవసాక్షిగ ప్రతిజ్ఞలనుఁజేసి తామ్రశాసనము వ్రాయించి యాశాసనము మీశిలాస్తంభమునకుఁ గట్టి బాహుయుద్ధమునకుఁ గడంగుదము. ఈ సమస్య యీవిధముగా మనయుభయుల నడుమ పరిష్కారమగుట నా కోరిక."

ఈ సయిజాబును వారు చూచుకొని 'మీ రొక్కరును మా యైదుగురితోఁ దలపడుటధర్మము కాదు; మాలో నొక్కఁడు మాత్రము వచ్చును. మీరు వచ్చి వానితోఁ నల

పనుదురా! అట్లయినపక్షమున మీకోరికప్రకారము సహాసిం
గలవాని’ మని ప్రత్యుత్తరము వ్రాసి విశ్వనాథనాయనివారికిఁ
బంపిరఁట. విశ్వనాథనాయనివారి పౌరుషపరాక్రమములు పాండ్య
వీరులైదుగురు దలపడినను ... కావు. కనుక మగల
యతఁడు ‘మీరైదుగురు నైదుసీమలకుఁ బ్రభువులుగ
నున్నారు. నే నొక్కఁడనైయుండినను మిమ్మైదుగురను జయించి
మీసీమల నొడిచికొనవలయు నని వచ్చియున్నాను. కనుక
మీ రైదుగురును గలిసి నాయొక్కనితోనే పోరాటు
న్యాయము.

వా రంగీకరింపక తమలో బాహుబలపరాక్రమ
సంపన్నుడైనవాని నేరుకొని యంగరక్షకై కవచమును దొడిగి
యశ్వారూఢుని గావించి వాని కొక ఖడ్గమును నొసంగి
యుద్ధముచేయుటకై శ్రీరంగస్థలమునకుఁ గొనివచ్చిరఁట!

ఈద్వంద్వయుద్ధము ముగియుట కెంతోకాలము పట్ట
లేదు. విశ్వనాథుఁడు తనకంగీకరించి తానును యుద్ధసన్న
ద్ధుఁడై రంగస్థలమున కేతెంచి ‘మొట్టమొదట నీవే కొట్టుమని
పాండ్యవీరుని నాహ్వానించెనట! అతఁ డట్లే యొక్క వ్రేటు వేసె
ను. విశ్వనాథుఁడు తనఖడ్గముతో నావ్రేటు తప్పించుకొని
యెనట. అంత పాండ్యుఁడు విశ్వనాథనాయని వ్రేటువే
యుమని పలికెనఁట! అతఁడు నిరాకరించి పాండ్యునే వ్రేటు
వేయుమని మఱుమాఱును పలికెనట! పాండ్యుఁ డట్లుగావించె
నఁట! అంత విశ్వనాథనాయఁ డెప్పటియట్లు తప్పించుకొని

పాండ్యునితో 'ఇదిగో ప్రేటువేయుచున్నాను తప్పించుకో' యని
పలికి గురిపెట్టి ప్రేటు వేసెనట! ఆ ప్రేటుతోఁ బాండ్యుని
దేహము రెండుతునుకలై గుఱ్ఱము క్రిందఁ బడెనట!

ఈ విధముగాఁ 'కర్ణాటపాలకులచరిత్ర' మను స్థానిక చరిత్రమునందుఁ దెలుపఁబడినది గాని యిట్టిది సత్యమని విశ్వసింపరాదు. ఇట్టిది విశ్వనాథనాయకుని భీమబలుఁడని తెలుపుటకై యొక కథ కల్పింపఁబడి యుండవచ్చును. దీని వాస్తవ [illegible] నీపాండ్యులలో మొదటివాఁడయిన పరాక్రమపాండ్యదేవ పెరుమాళ్ళ మరణానంతరము తెంగాశి పాండ్యులు విశ్వనాథనాయనివారితో సంధి గావించికొని వారికి సామంతులై కప్పము చెల్లించువారుగ నుండిరనుట సత్యము. వీనితమ్ముఁడు తిరునల్వేలి కులశేఖర పెరుమాళ్లను నతఁడు 1553 లో తెంగాశిలో పట్టాభిషిక్తుఁ డయ్యెను. వీనికి 'వీరవేలు' అను బిరుదుమాత్రము వహించెను. వీనికుమారుఁడు 'అతివీరరామపాండ్య అలగన' అను నాతఁడు 1564 లో పట్టాభిషిక్తుఁడై 'శివలవేలు' అను బిరుదమును బొందెను. వీరి కెవ్వరికిని పరాక్రమ పాండ్యదేవ పెరుమాళ్ళకు వలె నప్రతిహతభువనైక వీరుఁడనియుఁ, త్రిభువనాధిపుఁడనియుఁ, జంద్రకులావతంసుఁ డనియు మొదలగు బిరుదములు స్వాతంత్ర్యమును దెలుపునవి యేవియు లేవు గావున విశ్వనాథనాయని వారి బ్రతిఘటించి యుద్ధముచేసి మరణించినవాఁడు పరాక్రమ

పాండ్య దేవుఁడే యనియుఁ దక్కినవారు విశ్వనాథనాయకుని వారికి సామంతులై మైత్రితోఁ బ్రవర్తించి రని మనము నిశ్చయింపవచ్చును.

ఈవిశ్వనాథనాయనివారెంతసమర్థులైనను, ఎట్టిరాజ్య తంత్రజ్ఞులైనను, ఒకటి రెండుమారులు సామ్రాజ్యపు వారి సహాయమును గోరక తప్పినది కాదు. ఇతఁడు తెంకాశి పాండ్యులతోఁ బోరాడుచున్న కాలమున పోర్చుగీసువారు సముద్రతీరమునందు నివసించుచు ముత్యపు చిప్పలను సముద్రమునుండి దీసి తెచ్చి వ్యాపారము చేసెడి పరవజాతివారిని పెక్కండ్ర క్రైస్తవమత ప్రవిష్టులనుగాఁ జేసి వారిసహాయము తో సముద్రతీరము నాక్రమించుకొని సముద్రవ్యాపార మంతయుఁ దమహస్తగతమగునట్లుల వ్యవహరించుచు పరవజాతి వారిని పాండ్యరాజ్యపరిపాలనమునుండి వేఱుపఱిచినను నేమియుఁజేయు శక్తిచాలక యుండెను. ఇంతియగాక తిరువడి రాజ్యాధిపతి యైనభూతల వీరరామవర్మ పోర్చుగీసువారి సహాయముచే గర్వితుండై కప్పముగట్టుట మానుకొనుట యేగాక పాండ్యరాజ్యములోని కొంతభాగ మాక్రమించు కొనుటకుఁగూడ సాహసించెను. ఈ దుస్థితినంతయుఁ దెలిసి కొని విజయనగరసామ్రాజ్యసంరక్షణ కర్తయగు అచ్యుతరా మరాయలవారు విశ్వనాథనాయనివారికిఁ దోడ్పాటుగానుండి పోర్చుగీసువారియొక్కయు, తిరువడిరాజ్యాధిపతియొక్కయు,

విజృంభణము నడగించి వారినుండి కప్పములు గైకొని యాభాగములందు శాంతి నెలకొనునటుల పాండ్యరాజ్యముును బలపఱచి విశ్వనాథనాయనివారి పరిపాలనమును దృఢపఱచి రావలయు నని పెనుగొండరాజ్యాధిపతియైన విఠ్ఠలరాయని, వీని తమ్ముఁడును, చంద్రగిరిరాజ్యాధిపతియైన యారాము చినతిమ్మరాజును దక్షిణదేశమునకుఁ బంపించెను. విఠ్ఠలదేవరాయలు రాజప్రతినిధిగా నియమింపఁబడియెను. విశ్వనాథనాయనివారు పాండ్యరాజ్యముతోసలి వ్యవహారములను జక్కఁబెట్టుకొనుచు, వెలుపలివ్యవహారములయందు సామ్రాజ్యప్రతినిధి యగువిఠ్ఠలదేవరాయనికిఁ దాను గాని తనకుమారుఁడు కృష్ణప్పనాయనివారు గాని యెప్పటప్పట తోడుగాపుచుండెను. విఠ్ఠలదేవరాయలు 1558 వ సంవత్సరమునఱకు రాజప్రతినిధిగా దక్షిణదేశమున వ్యవహరించెను. విఠ్ఠలదేవరాయలు తనతమ్ముఁ డయిన చినతిమ్మరాజుతోఁగూడి తిరునడి రాజ్యమును జయించి వానితో సంధికార్యమున కొడఁబడి సామ్రాజ్యమునకు రావలసిన కప్పముల నన్నిటిని రాఁబట్టఁ గలిగెను. పోర్చుగీసువారిని, పరవజాతివారిని జయించి పోర్చుగీసురాజ్యమునకుఁగాక పాండ్యరాజ్యమునకు లోఁబడి కప్పములు చెల్లింప నియమబద్ధులను గావించెను. ఈసందర్భములయందు విశ్వనాథనాయనివారు తా నొక స్వతంత్రరాజువలె, ప్రవర్తింపక సామ్రాజ్యమునకు సామంతుఁడ నను

భావముతోనే సామ్రాజ్యప్రతినిధికి సర్వవిధముల తోడ్పడ కృషిసలిపెనుగాని స్వతంత్రభావముతో నుపేక్షించియుండ లేదు. విఠ్ఠలరాయలుగాని. ఆతనితమ్ముఁడు చినతిమ్మరాజుగాని విశ్వనాథనాయకునివారి పరిపాలనమునకుఁ బ్రతిబంధకముగా నెద్దియును జేసియుండ లేదు. విశ్వనాథనాయకునివారును, విఠ్ఠలరాయలును పరస్పరము సఖ్యభావమును జూపుకొనుచు నైకమత్యముతో వ్యవహరించినట్లు గన్పట్టుచున్నది గాని విరోధభావములతో గూడియుండి యనైకమత్యముతో వ్యవహరించినట్లు గనుపట్టదు. మహామండలేశ్వర రామరాజు విఠ్ఠలరాయదేవమహారాజునకుఁ దాను కార్యకర్తనని విశ్వనాథనాయకునివారి యొక్క శాసనమునఁ గన్పట్టెను విఠ్ఠలరాయనికి విశ్వనాథనాయకునివారు సామంతులుగా నుండి పరిపాలించెనని చెప్పరాదు. విశ్వనాథుఁడు పాండ్యరాజ్యాధిపత్యము వహించిన రాజుమాత్రమేయున్నాఁడు. తిరువడిరాజ్యమును, పోర్చుగీసువారి సముద్రతీరప్రాంతదేశమును సామ్రాజ్యమునుండి తొలఁగిపోకుండ జూచుటకై ముఖ్యముగాఁ బంపఁబడినవాఁడు విఠ్ఠలదేవరాయలు. ఈతఁడును, నీతనితమ్ముఁడు చినతిమ్మరాజును, నీరియనుచరు లయిననాయకులు కొందఱును చేసిన దానశాసనములు కొన్ని పాండ్యరాజ్యమందును గానవచ్చుచుండుటచేత నీతనిసమ్మతిని గైకొనియె చేయఁబడి యుండవచ్చును గాని యంతకన్న వానికి వేఱుగువిపరీతార్థము లిచ్చువ్యాఖ్యానములు చేయరాదు.

తిరువడి రాజ్యాధిపతి యగు భూతల శ్రీవీరరామవర్మ యును పోర్చుగీసువారును క్రైస్తవమత మవలంబించిన పరవ జాతివారును దక్షిణదేశమున సామ్రాజ్యాధికారమును దొలఁగించి యాస్థానమున పోర్చుగీసువారి రాజ్యాధికారమును స్థాపించుటకై ప్రయత్నించిన విధానమును భగ్నపఱచుటకును, ఈ ప్రాంతదేశమున విజయనగర సామ్రాజ్యప్రతిష్ఠను స్థిరముగా నెలకొల్పుటకును విఠ్ఠలరాజులు నియోగింపఁబడి పదిసంవత్సరములకాల మిచట నుండి తనప్రయత్నము లన్నిటిని విజయము గాంచెను. ఈకార్యములయందు పాండ్యరాజ్యమును బరిపాలించు విశ్వనాథనాయనివారును, వానికుమారుఁడు కృష్ణప్ప నాయనివారును తోడ్పడినమాట వాస్తవమె కాని విశ్వనాథనాయనివారు పాండ్యరాజ్యమును స్వాతంత్రముగాఁ బరిపాలనము చేయు లేదని కొందఱు చరిత్రకారులు వ్రాసినది సత్యచరిత్రము కాదు. ఇప్పటినుండియు నీతఁడును నీతనివంశము వారును పాండ్యరాజ్యమునకు వంశపారంపర్యపు హక్కు గలిగి యున్నాఱు సంవత్సరముల వఱకుఁ బరిపాలింపఁ గలిగిరి. విశ్వనాథనాయనివారు 1496 వ సంవత్సర ప్రాంతమున జనించి 1529 మొదలుకొని 1564 వఱకు పాండ్యరాజ్యమును బరిపాలించి 1564 వ సంవత్సరమున మరణముఁ జెందెను. ఇతనికి 'పాండ్యకుల స్థాపనాచార్య' యను బిరుదము గలదు. ఇయ్యది బహుశః తెంగాశి పాండ్యులను మరల వారివారి

స్థానములయందు నిలుపుటచే పొందియుండ వచ్చును. అట్ల యినను ఈతని పరిపాలన కాలమునఁ బాండ్యదేశ మంత్రియుఁ నభివృద్ధికిఁ గొనిరాబడి తెలుఁగువానికిని, తమిళులకు సైక మత్యముఁ గలిగియుండి యుభయసంఘములవారును విజయ నగరసామ్రాజ్యమునకుఁ దోడ్పడుట కవకాశమును, స్థిమిత మునుఁ గలుగఁజేసి నని చెప్పవచ్చును. ఇతఁడు తన కాలమునఁ దన పేరిట సొంత నాణెములనుఁ బ్రకటించెను.



వెలుగోటి యాచమనాయఁడు

ఉ. గోబ్బూరి జగ్గరాజు లోకకోటియుఁ బెబ్బదికోట్ల మాకరా-
జబ్బులు లక్షిమీఁద నదియొడ్డురు రా నెలువెంకుపతైనమా
సిబ్బగగండ యాచధరణీపతి ముందర నిల్వఁ గల్గలే
కొబ్బులు లేక, బొబ్బిలి ముఖాముఖ మేఁకలు నిల్వనేర్చునే?”

అతిశయోక్తులతోఁ గూడిన యీ పైచాటుపద్య మొకఁటి యాంధ్రవాఙ్మయము నలంకరించి చాటుపద్యరత్నాకర మను గ్రంథమునఁ గన్పట్టుచున్నది. చదువరుల స్థూలదృష్టికి నట్లు గాన్పించినను ఒక కాలంబున దక్షిణహిందూదేశచరిత్రము నందు సంభవించిన మహాభయంకర మగునట్టియు, మహాద్భుతమగునట్టియు నొక మహావిప్లవము కడదాటించిన యొక మహావీరవ్యక్తియొక్క చరిత్రశోభను గర్భీకృతము గావించి యొక మహామహావ్యక్తియొక్క యశోవైభవము దిగ్దిగంతములందుకు వెదజల్లునట్టిదిగా నున్నది. ఈవిప్లవము విజయనగర సామ్రాజ్యము నారవీటివంశస్థు లయినరాజులు పరిపాలన చేయుకాలమునఁ బదియేడవశతాబ్ది మొదట, అనఁగా 1614 వ సంవత్సరమున రాయవేలూరునగరమున మొట్టమొదట ప్రారంభమైనది. దీనికి ముఖ్యకారకుఁడు పైచాటువులోని జగ్గరాజు. వీనికి దక్షిణహస్తములుగా నేర్పడి తోడ్పడి విప్లవాగ్నిని విజృంభింపఁ జేసి ముందఁ బెట్టినవారు

మాకరాజును, వెలిగప్పనాయుడు అనువారు. వీరిని ప్రతి ఘటించి వీరి దుష్ప్రయత్నములను భగ్నపరచి శాశ్వతమైన విజయకీర్తిని గాంచినవాడు యాచమనాయుడు. ఇతడును పద్మనాయకకులాభరణము, వెంకటగిరిపురాధీశ్వరుల పెద్దయైన వెలుగోటి యాచమనాయనిమనుమడును, కాళహస్తిపురా ధీశ్వరుఁ డయిన దామర్ల వెంగళనాయని దౌహిత్రుఁడు. ఇతనితండ్రి కస్తూరి రంగప్పనాయుఁడు. తల్లి వెంకటాంబ. వీ రెల్లరును 1586 మొదలుకొని 1614 వ సంవత్సరము వఱకు విజయనగర సామ్రాజ్యమును బరిపాలించిన శ్రీమద్రా జాధిరాజ పరమేశ్వర శ్రీ వీరప్రతాప శ్రీ వీర వేంకటపతి దేవమహారాయల సేనాపతులును నాయకులు సమస్తమండలా ధీశ్వరులు నై యుండిరి. సత్యము, నీతి, న్యాయము తప్ప కుండ ధర్మపరిపాలనము చేసి విజయనగరసామ్రాజ్యసింహాస నమ ప్రతిష్ఠించి వాసిఁ గాంచినవారిలో నితఁడు ముఖ్యుఁడు. ఇతఁ డెంతటి సామ్రాజ్యపాలనలోఁ దలమునుఁగియున్నను సంతానాపేక్షతో నాలుగుపర్యాయము లాప్తబంధుపుత్రికలను వివాహముచేసికొన్నను సంతానసౌభాగ్యమునుఁ గన్న బాలఁ జూచుకొనుభాగ్యము మాత్ర మబ్బినది కాదు. ఇతనికి వేంకటాంబ, రాఘవాంబ, పెదఓబామాంబ, చినఓబ మాంబ, కృష్ణాంబ, కొండాంబ అను భార్య లున్నట్లు లీయపూ ర్వనామములు శాసనములవలన నైన నేమి గ్రంథముల వలన నైన నేమి, తదితర లేఖలవలన నైన నేమి తెలిసికొన

సాధ్య మగుచున్నవి. అందుగుల వెంకయవిరచిత మగు వరపతివిజయమునందు :—

"సీ. పరమపాతివ్రత్యగరిమచే మిక్కిలి
యతిశయిల్లిన వెంకటమ్మగారిఁ
జిరయశోనిధి యైనజిల్లెళ్ల రంగన్న
పార్థివు పుత్త్రి నోబమ్మగారి
జిల్లెళ్ల కృష్ణరాట్ఖ్యాతమహాఖ్యు ప్రి
యాత్మజ యైనకృష్ణమ్మగారి
భూరి శౌర్యోగ్ర గోబ్బూరి యోబమహా
ధ్యక్షు తనూజఁ గొండమ్మగారి
గీ. నెమ్మివరుసఁ బాణిగ్రహణమ్ముఁ జేసి
వీరవేంకటపతిరాయవిభుఁడు వేడ్క
నలరు నప్పద్మముఖులతో ననుదినంబు
నధికసౌఖ్యాంబునిధి నోలలాడె మిగుల."

అని యభివర్ణించి యున్నాఁడు. ఇందుఁ బేర్కొనఁబడిన కొండమ్మతండ్రి యగుగొబ్బూరి యోబమహాధ్యక్షునకుఁ గై చాటువునందుఁ బేర్కొనఁబడిన గొబ్బూరి జగ్గరాజు కుమారుఁడై యుండును.

వేంకటపతిరాయలునకు సంతానము లేదు గావున నతని వెనుక సింహాసనము నధిష్ఠింపఁదగిన హక్కు గలవా డాతనియన్న యైనరామరాయని కుమారులగు తిరుమల

రాజును, శ్రీరంగరాజును నై యుండిరి. కొందఱు రాజ బంధువులును, కొందఱుమండలాధిపతులును తిరుమలరాజునే యువరాజుగ భావించి యట్లు ప్రశంసించుచున్నను, తిరుమల రాజు మొదటనుండియు రాయలయాజ్ఞలను మీఱుచు నవిధేయుఁడై ప్రత్యర్థులలోఁ జేరి సామ్రాజ్యప్రతిష్ఠకు భంగము కలుగురీతిఁ బ్రవర్తించుటవలన నాతనియెడ నసహ్యత జనింప నతనితమ్ముఁడును, గుణవంతుఁడును స్వామిభక్తిపరుఁడును నగు శ్రీరంగరాజునే దగ్గఱకుఁ దీసికొని యువ రాజుగఁ జేసెను. ఆకాలమునాఁటి పోర్చుగీసుపాదిరులు తిరుమలరాజునెడఁ దమకుఁ గలమైత్రి ననుసరించి రాయలతో జరుపు నుత్తరప్రత్యుత్తరములలోఁ దిరుమలరాజునే యువ రాజుగ భావించి ప్రశంసలు సలుపుచుండఁగా నాతఁడు గర్వించుచుండెనని తెలుపుచున్నారు. తనయెడ నిట్టి సహ నస్యము కలిగి యుండుటచేతనే శ్రీరంగపట్టణము రాజ ధానిగాఁ గర్ణాటసామ్రాజ్యమును రాజప్రతినిధిగాఁ బరి పాలనముఁ జేయుచున్నతిరుమలరాజు రాయలయుత్తరువును శిరసావహించి 1610 లో రాజ్యమును రాజవొడెయరున కప్పగించి శ్రీరంగపట్టణమును విడిచిపోయెనని చెప్పుదురు. ఇట్లు తిరుమలరాజు సిగ్గుమాలినవిధముగాఁ బ్రవర్తించుటవలన మండలాధిపతు లెవ్వరును వానిపక్షమును బూనికొన సాహ సింపలేక పోయిరఁట.

"సామ్రాజ్యమునందలి మహామండలేశ్వరులలో రాయలకుఁ దరువాత నధికారమును, పలుకుఁబడియు చలాయింపఁ గలవారిలో తిరుమలరాయఁ డొక్కఁడు. ఈతని సంతకముతో రాహదారిపత్రము గలవా రెట్టిభయమును, నాటంకమును లేక రహదారిపై నైనను, ఏనదిమీఁద నైనను నిశ్చింతతోఁ బ్రయాణము చేయవచ్చును. ఈతనియాజ్ఞను నుల్లంఘించుట యన నేరగ్రస్థుని కైనను మరణశిక్షను బొందుట యగును."

ఇందుఁ బేర్కొనఁబడిన తిరుమలరాయలు, వేంకటపతి రాయలమామగారు. రంగరాయ రాయలకుఁ బ్రేమ పాత్రుఁడును. అన్నకుమారుఁడును. దత్తపుత్త్రుఁడును, యువరాజును నగు చిక్కరాయలు. ఈతని యువరాజుగఁ జేసినట్లు నరపతివిజయమను రామరాజీయములోని :-

క. అతనికి శ్రీరంగమహీం
పతి గలిగెను నా మహానుభావుఁడు శౌర్యో
న్నతి వెంకటపతిరాయన్నృ
పతిచే యువరాజపట్టబంధము నొందెన్.

అను పద్యమువలన విదిత మగుచున్నది. రాయలు తరువాత రాజ్యమునకు రావలసిన యువరాజును చిక్కరాయలనుట తేటయగు ప్రసిద్ధాంశము. కనుకనే రామరాజీయమున శ్రీరంగ చిక్కరాయ మనుజవిభుఁడే చిక్కరాయ లనియు, యువ

రాజును, శ్రీరంగరాజును నై యుండిరి. కొందఱు రాజబంధువులును, కొందఱుమండలాధిపతులును తిరుమలరాజునే యువరాజుగ భావించి యట్లు ప్రశంసించు చున్నను, తిరుమలరాజు మొదటనుండియు రాయలయాజ్ఞలను మీఱుచు నవిధేయుఁడై ప్రత్యర్థులతోఁ జేరి సామ్రాజ్యప్రతిష్ఠకు భంగము కలుగురీతిఁ బ్రవర్తించుటవలన నాతనియెడ నసహ్యత జనింప నతనితమ్ముఁడును, గుణవంతుఁడును స్థిరబుద్ధియు నగు శ్రీరంగరాజునే దగ్గఱకుఁ దీసికొని యువరాజుగఁ జేసెను. ఆకాలమునాఁటి పోర్చుగీసుపాదిరులు తిరుమలరాజునెడఁ దమకుఁ గలమైత్రి ననుసరించి రాయలతో జరుపు నుత్తరప్రత్యుత్తరములలోఁ దిరుమలరాజునే యువరాజుగ భావించి ప్రశంసలు సలుపు చుండఁగా నాతఁడు గర్వించు చుండెనని తెలుపుచున్నారు. తన యధీనమున సైన్యము కలిగి యుండుటచేతనే శ్రీరంగపట్టణము రాజధానిగాఁ గన్నాటసామ్రాజ్యమును రాజప్రతినిధిగాఁ బరిపాలనముఁ జేయుచున్న తిరుమలరాజు రాయలయుత్తరువును శిరసావహించి 1610 లో రాజ్యమును రాజఒడయరునకప్పగించి శ్రీరంగపట్టణమును విడిచిపోయెనని చెప్పఁబడును. ఇట్లు తిరుమలరాజు సిగ్గుమాలినవిధముగాఁ బ్రవర్తించుటవలన మండలాధిపతు లెవ్వరును వానిపక్షమును బూనికొన సాహసింపలేక పోయిరఁట.

"సామ్రాజ్యమునందలి మహామండలేశ్వరులలో రాయలకుఁ దరువాత నధికారమును, పలుకుఁబడియు చలాయింపఁ గలవారిలో ఓబలరాయఁ డొక్కఁడు. ఈతని సంతకముతో రాధారిపత్రము గలవా రెట్టిభయమును, నాటంకమును లేక యేబాటపై నైనను, ఏనదిమీఁద నైనను నిశ్చింతతోఁ బ్రయాణము చేయవచ్చును. ఈతనియాజ్ఞను నుల్లంఘించుట యన నేయుద్యోగస్థుని కైనను మరణశిక్షను బొందుట యగును."

ఇందుఁ జెప్పఁబడిన ఓబలరాయలు, వేంకటపతి రాయలవారి మామగారు. రంగరాజు రాయలకుఁ బ్రేమ పాత్రుఁడును, అన్నకుమారుఁడును, దత్తపుత్త్రుఁడును, యువ రాజును నగు చిక్కరాయలు. ఈతని యువరాజుగఁ జేసినట్లు నరపతివిజయమను రామరాజీయములోని :-

క. అతనికి శ్రీరంగమహీ
పతి గలిగెను నా మహానుభావుఁడు శౌర్య
స్ఫూర్తి వెంకటపతిరాయస్సు
మతిచే యువరాజపట్టబంధము నందెన్.

అను పద్యమువలన విదితమగుచున్నది. రాయలు తరువాత రాజ్యమునకు రావలసిన యువరాజును చిక్కరాయలనుట [illegible]. కనుక నీ రామరాజీయమున శ్రీరంగ చిక్కరాయమనుజపతిస్తే చిక్కరాయ లనియు, యువ

రాజనియు సుగుణగణములు గలవాఁ డనియు, శూరుఁ
డనియు, సౌందర్యవంతుఁ డనియు నభివర్ణించి యుండుటయే
గాక వయస్సు వచ్చిన యౌవనవంతుఁడనియు, జిల్లేళ్ళ నార
సింహభూపుని పుత్త్రిక యగు ఓబమ్మను పెండ్లిచేసికొనియె
ననికూడ దెలుపఁబడినది. 1599 వ సంవత్సరము నాఁటికి
సంతానవంతుఁ డై కూడ నుండవలయును. ఈ రామరాజీయ
గ్రంథకర్త యగు వేంకయకవి జగ్గరాజును దుర్యోధనునిగాను,
ఈ శ్రీరంగరాజుపుత్త్రుఁ డయిన రామదేవరాయలను, ధర్మ
రాజునుగాను వర్ణించి యుండుటచేత నీతఁడును నీతని కృతి
పతియు జగ్గరాజునకుఁ బ్రతిపక్షకోటిలోనివా రనుట స్పష్టము.
మఱియు రామరాజీయమున వేంకటపతిరాయల యన్న
కొడుకు శ్రీరంగరాజును, వీనికుమారుఁడు రామదేవరాజును
వర్ణించి పిమ్మట వీరవేంకటపతిరాయల గుణగణములను,
మాధుర్యమొలుకు బల్కులతో నభివర్ణింపఁబడియెను.

గొబ్బూరి ఓబలరాజపుత్త్రిక యగు కొండమ్మయే
బాయమ్మ యనియు జగ్గరాజు బాయమ్మయన్న యనియు,
ఓబల రాయలు మరణించిన వెనుక నీతఁడు తన సోదరి
యగు నీరాణి కొండమ్మ మూలమున సామ్రాజ్య
మునఁ బ్రముఖుఁడై రాయలపైఁ బలుకుఁబడి సంపాదించి
మితిమీఱిన రాజ్యకాంక్షచే దుష్ప్రవర్తనము జూపినాఁడు.
ఓబలరాయలు పోయినవెనుక నాతని కుమారుఁ డయినజగ్గ
రాజు నెడను, ఆతని కుమార్తె యగుకొండమ్మ యెడను

దయను, ప్రేమను జూపియుండుటను, 1611 వ సంవత్సరము నుండి కొండమ్మకుఁ గొడుకుఁ బుట్టినట్లు కల్పనచేసి రాజ్య మపహరింపవలె నని ప్రయత్నము చేసినారు. కాని వీరవేంక టపతిరాయలు మొదట తా నెట్లు ప్రతిజ్ఞపట్టి యాచరించుచు వచ్చెనో దానిని గనిపోవునపుడు సైతము మఱువలేదు.

అయినను సామ్రాజ్యానికి ప్రభువగు వీరవేంకటపతి రాయలవారు 1614 వ సం॥రములో అక్టోబరు నెల పడిమికాల మున దాను మరణించుటకు మూన్నాళ్లకుముందె యొకనాఁడు మంత్రి పురోహిత సామంత దండనాయక దౌవారిక బంధుజన విద్వజ్జన సముదంబునుఁ దనసోదరపుత్త్రుఁడు, యువరాజు నగు శ్రీరంగరాజునుఁ దనదగ్గఱకుఁ దీసికొని "నాయనా! శ్రీరంగా! నేనిఁక జీవింపను. నిన్ని సామ్రాజ్యమునకుఁ బట్టాభిషిక్తునిఁ జేయు చున్నాను. ఇదిగో! నా చేతియుంగరమును దీసికొని ధరిం పుము." అని పలికి తన కుడిచేయి చాఁచి యాతని కం దిచ్చె నఁట! అట్లు పలికి చేయిచాఁచినతోడనే శ్రీరంగరాజు కన్నుల వెంట బొటబొటబాష్పజలంబు లొలుక గద్గదకంఠముతో 'మహాప్రభూ! దేవరా! ఈ సామ్రాజ్యము నేలుట కివ్వ రద్దులో నీ యుంగరము వాడి కలంకరింపుము. ఈప్రభుత్వము నా యంతట నేను కోరినవాఁడను గాను' అని పలికి సాష్టాంగ పడి బావురు మని యేడ్చుచు నాతని పాదములం బట్టికొనియె నఁట! అపుడు రాయలు తనచుట్టు నున్నవారిని నాకాను మూరు లేవనెత్తు డని యాజ్ఞాపింపగా నట్లుగావించి వార

లాతని రాయలకుడిచేయితోఁ బట్టుకొనుట కను బిగుసుక్కు నిలిపి రఁట! తనచేయి చాచి యిదిగో! యీ యుంగరమును గైకొనుమని మరల పలికె నఁట! అతఁడు ఆ యుంగరము తనకు ముప్పు వాటిల్లఁ జేయునని నిశ్చయముగ ముందుగనే తెలిసి కొన్నవానివలె 'శ్రీరాజా! నీ యాజ్ఞ నుల్లంఘించి నీ యుంగరము దీసికొనకున్నందుకు నన్ను క్షమింపుఁ'డని చేతులు శిరస్సునకుఁ జేర్చుకొనియె నఁట! అంతట తన చేతి యుంగరమునుదీసి పైకెత్తి పట్టుకొన్నట్టి సమీపమునందున్న మరల కోరగాఁ బట్టుచున్న దండనాయకులు ప్రత్యేకముగ గన్నిరోఁ జూచుచు-దానిని తీసికొని ముందుగా శిరమునఁ బెట్టుకొని తీసి తరువాత వ్రేలికిఁ బెట్టుకొనియెనఁట! పిమ్మట రాయలు రెండు లక్షల వరహాల విలువఁగలిగిన పట్టాభిషేక కాలములందును, ప్రత్యేక పర్వదినములందును సామ్రాజ్యసార్వభౌములు ధరింపఁ దగినదుస్తుల నిచ్చుచుయెగాక యారు లక్షల వరహాల విలువఁగలిగిన తన చెవి వజ్రములను, మఱి రెండు లక్షల వరహాల విలువఁగలిగిన తన చెవికమ్మలను, ఇంకను విలువఁగలిగిన పెద్దపెద్ద ముత్యములనుఁ దెప్పించి యిప్పించె నఁట! ఇట్టి యాభరణముల నన్నింటి నొసంగి తన తరువాత శ్రీరంగరాజు పట్టాభిషిక్తుఁడు గాఁదగిన రాజకుమారుఁ డని ప్రకటించి యుండె నఁట!

తరువాత నాలుగుదినములు బ్రదికె ననియు జనిపోవు నాలుగువది యేండ్లవయ స్సుండె ననియు బ్రాహ్మ

తెలుపుచున్నాఁడు. వాని యారామములోనే మంచిగంధపుఁ గట్టెలతోడను, సుగంధద్రవ్యములతోఁడను రాయలశ్రేత మునకు దహనసంస్కారకర్మ జరుపఁబడెనఁట ! వీనితో వీని రాణులు మూవురుమాత్రము సహగమనము గావించిరఁట ?

శ్రీరంగరాజును పట్టాభిషిక్తునిఁ జేయుటకు వేంకట పతిరాయఁలు సూచించిన యీమార్గము కొందఱకు సంతోష కరముగ నున్నను, మఱికొందఱకు దుఃఖకరముగ నుండెను. రాజబంధువులలోనేగాక సామ్రాజ్యమండలాధిపతులలోను, దండనాయకులలోను పెద్దకలవరము జనించె నఁట! పులికాట్లు నందున్న ఒలందులకు నీకలహానేరీతిగఁ బరిణమించునో, తమవర్తకమునకుఁ, దమవర్తకపుశాలాస్థానమునకు నేవిపత్తు గలుగునో యని భయకంపితు లయిపోయిరఁట !

శ్రీరంగరాజు యథాశాస్త్రీయముగఁ బట్టాభిషిక్తుఁ డయ్యెను. జగ్గరాజు, మాకరాజు, రావెల వెంకటపతి నాయఁడు తక్క తక్కిన సామంతమండలాధిపతులెల్లరును వినమితులై కానుక లర్పించి నమస్కరించి సార్వభౌమునిగ నంగీకరించిరి.

కొంతకాలము గడచినపిమ్మట శ్రీరంగరాయలు తనకొలువున నున్న యుద్యోగస్థులలోఁ గొందఱపై ధనాప హరణము మున్నగు సభియోగములు రాఁగా విచారించి వారిని వారివారి పదవులనుండి తొలఁగించుట తటస్థించెను. వీరందఱు నదినఱకె శత్రువులుగా నేర్పడి కుట్ర చేయుచున్న

జగ్గరాజు, మాకరాజు, వెంకటులతోఁ గలిసి రాయలను సింహాసనభ్రష్టునిఁ జేయుటకై ప్రయత్నించుచుండిరి. ఇదంతయు నెఱింగి శ్రీరంగరాయలు జాగరూకతతో వ్యవహరించుచు దుర్గమును, సంతతిపురమును సురక్షితముగ నుంచుకొనియెను. ఈ కుట్రలకు కర్తయగుకని మూలకారకుఁడగు గొబ్బూరి జగ్గరాజు. శ్రీరంగరాజును రాజ్యభ్రష్టుని గావించి తన మేనల్లుఁడైన శిశువునకుఁ బట్టము కట్టి తాను సామ్రాజ్యము నేలుటకు మంచితరుణము సంభవించిన దని సంతోషించుచుఁ దన కొల్లలయినవారితో నాలోచించి సుస్థిరమైన పన్నాగమును బన్ని వంచనచేఁ గార్యము నెఱవేర్పఁ దలఁచి విప్లవమునకు సంసిద్ధుఁ డయ్యెను.

సామ్రాజ్య వ్యవహారనిర్వహణాకదృష్టితో నుండి శ్రీరంగరాయలు పరిస్థితి నంతయు భావముతోఁ గొంతకాల మేమరియుండి వీరివంకఁ జూడక పోయెను. అందువలన వీరి పన్నాగము లాతనికిఁ దెలియ రాలేదు. ఒకనాఁడు యాకస్మికముగాఁ దనకు ముఖ్యశత్రువుగా నేర్పడియున్న మహామండలేశ్వర గొబ్బూరి జగ్గరాజదేవమహారాజుకడనుండి యొక దూత రాయలకడకు వచ్చి యొక లేఖను సమర్పించెను.

"ఇదివఱకు మీకు ప్రతిపక్షులైయున్న నేనును, నాతోడి మిత్రులును, మా ప్రయత్నములను మేము విడిచి మిమ్ము సార్వభౌములుగ భావించి సేవింప నిశ్చయించుకొన్నారము. మీరు తొంటిభావములను విడిచి మా కనుజ్ఞ దయ

చేసినయెడల దేవరసాన్నిధ్యమునకు విచ్చేసి మాకానుక లర్పించి కృతప్రణాము లగుదుము." అని యందు వ్రాసి యుండెను. పరాక్రమవంతులయిన యీశత్రుపక్షమువారి నెల్లగఁ దనవంకకుఁ జేరఁదీసికొని సామ్రాజ్యమును బలపఱచి కొనుట యత్యావశ్యక మైనదిగా భావించి యందుల కంగీక రించినట్లు తెలుపుచు జగ్గరాజున కా దూతచేతనే ప్రత్యు త్తరము పంపి తన దుర్గాధ్యక్షున కీవృత్తాంతముఁ దెలియఁ జేసి వారు వచ్చినయెడల నెట్టిసాటంకమును గలిగింపకుండ నుండవలయు నని యాజ్ఞ చేసెను.

మఱియు వారిని సామ్రాజ్యసామంతులుగ భావించి యథామర్యాదలు దప్పకుండ గౌరవభావముతో వారికి స్వాగతము నొసంగవలసిన దని కూడ నుత్తరువు గావించెను.

అమాయకుఁ డయినయారాయలు జగ్గరాజు పన్నిన యీమాయావ్యూహమునం దగుల్కొని యట్టియుత్తరువు లిచ్చియుండుటచేత జగ్గరాజునకును, వానిమిత్రులకును దుర్గ ములోఁ బ్రవేశించుట యత్యంతసులభసాధ్య మై పోయెను. పాప మాదురదృష్టవంతుఁ డగురాయ లొకరీతిగఁ దలంప దైవ మింకొకరీతిగఁ దలంచెను.

అతఁడు తనమిత్రవర్గముతోఁ బ్రవేశించి రాయల పరి వారమున కెఱుకపడకుండునట్లు తన రక్షకభటుల నాయా ద్వారములకడకుఁ బంపి వారివారిస్థానములు నిలువ నేర్పాటు గావించెను. ఇంతలో నీరు తలపెట్టిన ద్రోహకార్యము

రాయలవర్గమువారికిఁ బొడకట్టెను. అంత రాయల సైనిక వర్గమువారు దుర్గద్వారములను మూసివేయఁ జూఁచిరి. అప్పటికే కార్యము మించిపోయినది. అంతయు నిష్ప్రయోజనముగాఁ బరిణమించెను. జగ్గరాజు సైనికభటులు రాయల దుర్గరక్షకులను సంహరించుచు నంతఃపురభాగములకుఁ బఱువిడు చుండిరి. ఇంతలో నొక శత్రునాయకుఁ డొకఁడు రాయలనుఁబట్టికొని జగ్గరాజుకడకుఁ దీసికొనివచ్చి 'ఇదిగో! రాయలను నీకర్పించు చున్నా' నని పలికెను.

అతఁడు రంగరాయలను జూఁచి "రంగరాజా! నీవు నాకు ఖైదీవయినావు. నీ విఁక నిశ్శబ్దముగ నావలికి పోతివా నీ ప్రాణములను నీవు సంరక్షించుకొనఁగలవు. ఈదినము మొదలుకొని రాజ్యకాంక్ష విడిచి సామ్రాజ్యముపైఁ గల హక్కునంతయు వదలుకొని మరల యెన్నఁడును జేపట్టుటకుఁ బ్రయత్నింపకుండుము" పొమ్ము అని పలికెను.

అతఁడు మోసపోయెను. దుర్గ మంతయు శత్రుసైన్యములతో నిండిపోయెను. ఇంక చేయున దేమి గలదు? అట్టి కఠిన సమయమున యాజ్ఞకుఁ దలయొగ్గక తప్ప దయ్యెను. ఆ దురదృష్టవంతుఁడు తనభార్యను, బిడ్డలను దీసికొని క్లేశముచే వాడిపోయిన మోమును, వాల్చిన కన్నులును గలిగి మాఱుమాటలేక తల వంచికొని పోవుచుండెను. ఒక్క మనుష్యుఁడయినను నమస్కరించువాఁడు లేఁ డయ్యెను. ఇది ద్రోహమని పలికినవాఁడు లేకపోయెను. ఆక్షణమువఱకు రాజుగ

నున్నవాఁ డంతలో దిక్కుమాలినవాఁడు గావలసివచ్చెను. ఆహా! మానవుని బ్రతు కింతేగదా! రాయలపక్షమున నున్న మహావీరు లందఱును బిఱికిపంద లైపోయిరి. రాయల కంతయు నంధకారబంధురముగాఁ గన్పట్టెను. పాప మాదురదృష్టవంతుఁ డైన రంగరాజు వెల్లూరు నెప్పటి కయినను జూడఁ గలుగుదునా యని తలపోయు చుండెను. రాయవేలూరునగరమున నుద్భవించి దట్టముగా నలముకొన్న యీ మబ్బులు సామ్రాజ్యము నంతయు వ్యాపించిపోయినవి.

కాని విజయనగరసామ్రాజ్యము శూరుల కెన్నడును బేదవడి యుండలేదు. ఈ విప్లవసమయమున నొక మహావ్యక్తి బాలభాస్కరునివలె విజృంభించుట కవకాశము చిక్కెను. ఆవ్యక్తియె మన కథానాయకుఁ డైన శూరవరాగ్రణి.

ఆదినమున వేలూరునగరమున వెలుగోటి యాచమనాయఁడు లేకుండెను. ఆనగరమునకుఁ గొన్నిమైళ్లదూరమున నున్నవాఁడు. ఇచట నేమి జరిగియుండెనో యాతఁ డెఱుంగ కుండెను. ఈ దుర్వార్త చెవిని బడినతోడనే తాను తన దుర్గమునకుఁబోయి తనసైన్యమునంతయు నొక చోటికిఁ జేర్చికొని తనకు మిత్రుఁ డయిన రాయలపక్షముఁ బూని యెప్పుడు శత్రువులను మర్దించి రాయలను రక్షించి సామ్రాజ్యమును రాయలకు నిలుపుట కవకాశము గలుగునా యని నిరీక్షించు చుండెను.

అట్లు జగ్గరాయలు రాయవేలూరు నాక్రమించుకొని రంగరాయలను, వానికుటుంబమును చెఱశాల యందుంచెను.తన

మేనల్లుని సార్వభౌమునిగఁ బ్రకటించి మండలాధిపతుల నెల్ల నంగీకరింప నిర్బంధించెను. ఎల్లరును జగ్గరాజుల యెడఁ గల భీతిచే కానుక లర్పించి కృతప్రణాము లయిరి. [illegible] మాండలికుఁడు మాత్రము రాఁ డయ్యెను. అతఁడే పద్మనాయక మండలాధిపతి వెలుగోటి యాచమనాయఁడు. ఇందుకుగా యాచమనాయునిపైఁ గినిసి జగ్గరాజులు [illegible] యానూతన ప్రభువునకుఁ గృతప్రణాముఁడై [illegible] పంపవలసిన కానుకలను జెల్లించిపోవలసిన దని సమాచారము పంపెను.

"అనామధేయుఁడగు నొక బాలునికి కానుక లర్పించు మనుష్యుఁడనా? కానని చెప్పుము. నా ప్రభువు శ్రీరంగ రాయలు. వారికే నా కానుకలు; వారికే నా ప్రణామములు; వారి ప్రయోజనముకొఱకే యింతవఱకు ఖడ్గము చేతఁ బట్టియున్నాను. పో; పొమ్ము; పోయి నా యభిప్రాయము నీ ప్రభువునకు నివేదింపుము" అని యాచమనాయఁడు పలికెను.

ఇట్టి స్వాతంత్ర్యముతో గర్జించి పలికిన పలుకులు జగ్గరాజుల చెవినిఁ బడినప్పుడు "ఓహో! [illegible] వలె నున్నాఁడు. నాలుగువేల సైన్యము మాత్రమె గల వాఁ డేమి చేయఁగలఁడు" అని పలికి 'నీవు మా సార్వభౌమునకు రానియెడల మేమె నీకడకు వచ్చి నిన్ను నాశనముఁ జేయుచున్నా' మని రెండవసారి మరల సమాచార మంపెను.

అందులకా మహావీరుఁడు దీటుగ ప్రత్యుత్తర మిచ్చెను.

అవశ్యము రావచ్చును. తా నెప్పుడు సిద్ధముగా నున్న నప్పుడే రావచ్చును. ఎప్పుడు వచ్చినను యాచమనాయఁడ నైన నేను నావంటి మనుష్యులతో నిరీక్షించి యుందును. పో; పొమ్ము; పోయి నాయీపలుకులు జగ్గరాయల దర్బారులో పలుకుము. ఈపలుకులు విన్నమాత్రమున జగ్గరాయలకు మిన్నువిఱిఁగి మీఁదఁబడినట్లు తోఁచెను.

ఆప్పు డతఁ డిట్లు తలపోసికొనియెను. "ఇతఁడు నిక్కముగా శూరుఁడే. తాను తనబొందెలోఁ బ్రాణము లున్నంతదనుక రంగరాయల పక్షమునఁ బోరాడుటకు నిశ్చయించికొని యున్నవాఁడు. ఇట్టివానిపట్ల సామదానభేదదండోపాయములను, జతుర్విధసాధనములనుఁ బ్రయోగింపవలయును. ముందుగా దండోపాయమువలన నపాయము వాటిల్లఁగలదు. ఇప్పు డితనితో యుద్ధము దలపెట్టినయెడల దామర్ల సింగళనాయఁడు, దామర్ల చెన్నప్పనాయఁడు మొదలుగా నీతని బంధువర్గమువా రందఱును నీతనిపక్షమునఁ జేరుదురు. అప్పుడు రంగరాయల బంధువర్గము వీరినిఁ జేరుదురు. తక్కినమండలాధిపతులను నాపక్షమున నిలుపుకొనుట దుస్సాధ్యమగును. ఈతని సామముచేతను, దానములచేతను జక్కపఱుపఁజూతును."

ఇట్లు తలపోసి యాచమనాయని ననేకవిధములుగాఁ గొనియాడుచు 'నీవు నామేనల్లునిపక్షమున నుండు వేని విశేషముగా వరుసంబడి వచ్చెడి భూములను నొసంగుచు నిన్ను

యున్నత పదవికిఁ గొనివచ్చెద' నని వాగ్దత్తము చేయుచు నొక జాబు వ్రాసిపంపెను.

"అహా! నే డితఁడు వంచకుఁడై నావంశమును, నాపౌరుషపరాక్రమములను, నాసుగుణములను బొగడుచు నన్ను లంచములనిచ్చి లోఁబఱుచుకొనవలయు నని సంకల్పించి యీజాబు వ్రాసియున్నవాఁడు. నేనా యీ నాయకులమారి మెల్లన్నకు లోఁబడునది" అని తలపోసి 'సమీా! నాకు జగ్గరా యలు భూములొసంగునా? నాకు భూము లిచ్చుటకు జగ్గ రాజునకు భూము లెక్కడివి? ఈభూములు నాప్రభు వగు శ్రీరంగరాయలవి కావా? నా ప్రభుస్వభూములను, ధనమును దానము చేయుటకు జగ్గరాజునకు హక్కుగలదా? అతని యందే నాభక్తి కుదురుకొని యున్నది. అతనికే నాసేవ; ఇతరులకుఁ గాదు. అని పలికి 'ఓయీ! పో; పొమ్ము; పోయి నీ సామంతు లందఱితో గలిసి దండెత్తి రమ్ము. మీాచేత నైన న న్నోడింపుఁడు. నేనుమాత్రము నా ప్రభువును విడిచి యీామన్మాత్రమైన హక్కు గాని, పేరు లేనిబొమ్మను సేవిం చువాఁడను గా నని నా యీపలుకులను నెల్లవారు విను నట్లుగా బహిరంగ సభలోఁ బల్కుము. పొమ్ము.' అని వానినిఁ బంపివేసెను.

ఇట్లుత్యంతము రంగరాయనిమీాఁది భక్తి ప్రేరేచు చుండఁగా నత్యమిత ధైర్యసాహసములతో నెదురొక్కని దర్పముఁ జూపుచు శత్రువు పల్కుచున్న గంభీరోక్తులకును,

చేయుచున్న యుద్ధసన్నాహమునకును భయపడి ప్రత్యుత్తర మిచ్చుటకు నేమియుఁ దోఁపక జగ్గరాయలు తదితరసామంత మండలాధిపతులను స్తోత్రపాఠములుఁ జేయుచుఁ, గౌరవిం చుచు వారల నందఱ నేకీభవింపఁ జేసి యేకాకి నైు యెది రించుచున్న యాశత్రుపీనునిఁ దలపడి నాశనముఁ జేయవచ్చు నన్నయాశతో నుండెను.

ఇంతలో యాచమనాయఁడు చెఱలో నున్న తన ప్రభువును విడిపించు టెట్లని యాలోచించు చుండెను. ఒక దుర్మార్గుని చేతిలోఁ ఖైదీగాఁ జిక్కిపోయి యితరుల కెవ్వరికిఁ జొఱరాని కారాగృహంబున నున్నవాని విడిపించు టకుఁ బ్రయత్నించునపుడు వాని కెట్టివిధమైన హానియుఁ గలుగకుండఁ జూడ వలయునుగదా! ఎన్నివిధములఁ బ్రయ త్నించినను కార్యము కొనసాఁగ దయ్యెను.

ఇట్లుండ నాతనిమనంబున కొక యోచన తట్టెను. ఏదైన నుపాయముచేత రంగరాయలపుత్రులలో నొకనినైన నీవలకు వచ్చునట్లు చేసి యాతనినే రాయలుగాఁ బ్రకటించి పట్టాభిషిక్తునిఁ జేయుట యుక్తమని భావించెను. అందు కొక యుపాయమును జింతించెను. పదభ్రష్టుఁడైన రాయలకును, వాని కుటుంబమునకును బట్టలుతుకుటకై నియమింపఁబడిన చాకలివానివలన యీ కార్యమును నిర్వహింప సాహసించెను. ఒకనాఁడు రహస్యముగా చాకలివానిని రప్పించి ఓయీ! నీవు రంగరాయని పుత్త్రిలలో మొదటికుమారుఁడు, పెద్దవాఁడు

గనుక సాధ్యపడదు గాన రెండవవాఁడు, పండ్రెండేండ్ల బాలుఁడు
గావున వాని నెట్టులయిన నాకడకుఁ జేర్చఁ గలిగితివా, నీకును,
నీ సంతతివారికిని జన్మదారిద్ర్యము తీర్చునంతటి బహుమాన
మును గావింతు' నని ప్రోత్సహించెను. వాఁడు పరమానంద
ముఁ జెంది ప్రభూ! ఈకార్యము నాకును విధ్యుక్తధర్మమే
గావున నవశ్యము నట్లు గావించెద నని పలికెను. అప్పుడు
యాచమనాయఁడు చెరలో నున్న రంగరాయలకు నీసమాచా
రము దెలుపుచు రెండవకుమారుని వీనివశము చేయవలసిన
దని యొక జాబు వ్రాసి వానికిచ్చెను. ఆచాకలివాఁడాజాబుఁ
దీసికొని కన్నుల నద్దికొని యాతనికడ సెలవు గైకొని
వెడలిపోయెను.

ఆజాబును చాకలివాఁడు తనవంతుదినము రాఁగానే
శుభ్రముగావించిన రాయలబట్టల నడుమ పైకిఁగనఁబడకుండు
నట్లుగా మడతలలో నిమిడ్చి కోటలోని కారాగృహమునకు
యథారీతినిఁ బోయెను. కావలివా రెవ్వ రనుమానించ లేదు.
అట్లుపోయి యాజాబును రంగరాయలకిచ్చెను. అతఁ డాజా
బును చదువుకొని యాచమనాయఁడు దనయందుఁ గనుపఱ
చెడు భక్తివిశ్వాసముల కాతని మెచ్చుకొనుచు రెండవకుమా
రుని రామదేవరాయనిఁ బిలిచి యాసంగతి నంతయు నాతనికి
నచ్చఁజెప్పి నీ కెంతమాత్రము భయము లేదని బోధించి
యాపండ్రెండేండ్లబాలుని వానిపరము చేసెను. వాని నొక
గంపలోఁ బరుండఁ బెట్టి మాసిపోయిన గుడ్డలతోఁ గప్పి పైన

మిక్కిలిగమాసి యంటువడి యున్నగుడ్డలను గప్పి యతిసాహ సముతో నాగంప నెత్తికొని వచ్చినవారిని పోయెను. కావలి వారతని నెఱింగినవా రగుటచేతను ప్రతిదిన మట్లు చాకలి వాండ్రు పోవుచుండుట చేతను వారి కెట్టియనుమానమును గలుగకుండుటచే యథాప్రకారము ద్వారముఁగుండఁ బోని చ్చిరి. అతఁ డంటుగుడ్డలు మోసికొని పోవుచున్నాఁ డని యితరు లందఱును వానికి దూరముగాఁ దొలఁగుచు నచ్చిరి గాని యెవ్వరికి నెట్టివిధ మైనయనుమానమును గలుగలేదు.

అట్లు చాకలివాఁడు నిరాటంకముగా నిర్భయుఁ డై కోటనుదాటి యొక రహస్య ప్రదేశమునకుఁ గొనిపోయి వానిని బయటకుఁ దీసి యాబాలుఁడు తనకు నాతనికి నెట్టి విధమైన విపత్తు గలుగకుండ నట్టికష్టమున కోర్చియుండినందు కాతఁ డత్యంతసంతుష్టుఁ డని భావించి శ్లాఘించుచు నాప్రదేశ మున నే మూఁడుదినము లుండునట్లునియమించి నాల్గవనాఁ డెవ్వ రికిఁ దెలియకుండ నాతని యాచమనాయని చెంతకుఁ జేర్చెను. అంతటి మహోపకారమును గావించినందుకు వానిని మెచ్చుకొని తాను చెప్పిన ప్రకారము కొంతధన మొసంగి రామదేవుని పట్టాభిషిక్తుని గావించిన వెనుక తనవాగ్దత్తము సంపూర్ణముగా నెఱవేర్తునని చెప్పి వానిప్రాణమును గాపా డుట కభయప్రదానముగూడఁ జేసెను.

అటుపిమ్మట నెట్టియో కపటోపాయమున రంగరా యల రెండవకుమారుని యాచమనాయఁడు తన చెంతకుఁ

జేర్చికొని యున్నాఁడని జగ్గరాయనికిఁ దెలియవచ్చెను. అట్లు తన్ను మోసపుచ్చినందుకు నతఁడు క్రోధోన్మత్తుఁడై రంగరాయుని కారాగృహమునను మునుపటికంటె నిబ్బడిగాఁ గాపుపెట్టి యాతని నెచ్చమునకుఁగా నిచ్చుభృతిని తగ్గించు టయేగాక సన్నని బియ్యమునకు బదులుగా ముతక బియ్య మును, చచ్చుపుచ్చు కూరగాయలను మాత్ర మిప్పించుటకుఁ గట్టడి చేసెను.

వెలుగోటి యాచమనాయఁడు రంగరాయని రెండవ కుమారుఁడు రామదేవరాయని మాయోపాయముచేతఁ జెఱ నుండి విడిపించుకొని చెంతఁ జేర్చుకొని వానికిఁ బట్టము గట్ట నున్నాఁడనువార్త యగ్నిహోత్రమువలె సర్వత్ర వ్యాపించెను. అంత రంగరాయని పక్షమువారును, జగ్గరాయల భయముచే నణఁగిమణఁగి పడియున్న మండలాధిపతులు, దండనాయకులు, తదితరులు మెల్లు తలపోసిరి. "ఈ రాజ్యము నకు వాస్తవమైన హక్కుదారుఁడు రంగరాజుగాని జగ్గరాజు మేనల్లుఁడు కాఁడు. వాఁడు కృత్రిమపు ప్రభువు. వానికి సామ్రాజ్యము కట్టఁబెట్టుట మనకు ధర్మము కాదు. కనుక మనమెల్లరము మనసైన్యములతో జగ్గరాయల బంధము నుండి తప్పించుకొని యాచమనాయని సైన్యములలోఁ జేరి రామదేవరాయునికిఁ బట్టము గట్టుట పరమధర్మము."

ఇట్లు చింతించి వారెల్లరును ధైర్యసాహసములఁ జూపి తమతమ పరివారములతోను సేనములతోను యాచ

మనాయనిఁ జేరుటకు సంకల్పించుకొని తమనిశ్చితాభిప్రాయ మును యాచమనాయనికిఁ దెలియఁజేసిరి.

ఇట్టి శుభవార్త వినవచ్చినపుడు యాచమనాయని యుత్సాహ మినుమడించి రంగరాయని నెట్లయిన విడిపించ వలయునని యభిలాష మరల యుదయించెను. తనకు విశ్వాస పాత్రులును తెలివితేటలు గలిగి నేర్పరు లయిన యువకులను గొందఱను రప్పించి వారల కిట్లు బోధించెను. "మీరు రంగ రాయని చెరశాలయున్న దుర్గమునకుఁబోయి మీ నేర్పరి తనముఁ జూపి యాదుర్గములో నుద్యోగములు సంపాదించు టకుఁ బ్రయత్నింపుఁడు. ఈ కార్యమునందు మీకు జయము గలిగినపక్షమున రహస్యముగా నితరులకు గానరాకుండు నటుల వెలుపలనుండి రాయలుండు గృహములోనికి భూమి లోపల నొకసొరంగమునుఁ ద్రవ్వి రంగరాయని దీసికొని రావలయును. మీకత్యంతబహుమానములను విరివిగాఁ జేయింపఁగలను."

అని చెప్పి వారిని పంపించెను. ఆతని యాజ్ఞను శిరసా వహించి వారు పోయి తమ నేర్పరితనమునుజూపి, యుద్యో గములను సంపాదింపఁగలిగిరి. ఈ ప్రయత్నమునందు విజ యము లభించినందువలనఁ దమ ప్రభువుమీఁదఁ గల భక్తి విశ్వాసములు వెల్లడి యగునట్లు తాము వచ్చినకార్యమునకుఁ బూనుకొని యా సొరంగమును ద్రవ్వి యొకనాటిరాత్రి రంగ రాయని గదిక్రిందికివచ్చి యుపరిభాగమును బెల్లగించి గదిలో

ప్రవేశించినపుడు రంగరాయలు వారినిగాంచి వారలను ప్రస్త రాయలబటులుగాఁ దలంచి తన్నుఁ జంపుటకు వచ్చినవా రని భావించి భయపడియు వీరపురుషోచిత స్థైర్యధైర్యములో నుండి నిశ్చేష్టితుఁ డయ్యెను. అంత వారు లోనికి సాష్టాంగ నమస్కృతులు గావించిరి. వారి నాయకుఁ డగు నొకయువ కుఁడు యాచమనాయకుఁ డిచ్చిన [illegible] జాబునుఁ దీసి యాతని కిచ్చెను.

అంతట తత్తరముతోఁ రంగరాయలు ఆజాబునుఁ జదువుకొని యాచమనాయకుని భక్తివిశ్వాసముల కబ్బురప డుచుఁ దన దురవస్థను దలపోసికొనుచున్నను లోపలినుండి యుబుకుకొని వచ్చెడు దుఃఖప్రవాహము నాపుకొని '[illegible] భక్తివిశ్వాసములతోఁ గూడిగాని ధైర్యసాహసములఁ జూపుచు నన్నుఁ జెఱనుండి తప్పించుటకుఁ జూపిన యీ మార్గము నుల్లంఘించుట తనవంటివానికి యుక్తము గా' దని పలికి భార్యకును, బిడ్డలకును జెప్పి తాను కట్టుకొనియున్న దుస్తులను విసర్జించి యొక చిన్నయంగవస్త్రమును జుట్టుఁ బెట్టుకొని వారల వెనుక సొరంగములోనికి దిగి సొరంగము మార్గమున బయలు వెడలెను. దుమ్మును, ధూళియు [illegible]చుండ చేతులు, మోకాళ్లను క్రిందనాన్చుకొని యొక్కపలు కైనఁ బలుకకుండ నూపిరి విడుచుట కష్టముగా నున్నను సహించి చాలదూరము ప్రాకుచు వచ్చిరిగాని దురదృష్టవశ మునఁ గస్తీ తిరుగుచున్న కావలివాఁ డాసమయమున నాసొ

రంగముపై నడుచుట సంభవించి భూమిపై పట్టితిమాత్ర ముగా నుండుటచేత నాసారంగములో వారిపై బడుట సంభ వించెను. అట్టిది కష్టములు దూయుట కనువగు ప్రదేశము కాదు. రాయలను సురక్షితస్థానమునకు త్వరలోఁ గొనిపోవు టకు సాధ్యము గాదు. ఈ కావలివాని మొజ్జిల నాలకించి తక్కిన కావలివాండ్రందఱు నొక్కపెట్టున బలము నెత్తుకొని వచ్చి అంగవస్త్రము మాత్రము గలిగి దేహమంతయు దుమ్ము తోఁ గప్పఁబడి మోకాళ్ళుకొట్టుకొనిపోయి రక్తము గారు చుండ రంగరాయలను జగ్గరాయలకడకు నీడ్చికొని పోయిరి. అతఁడు కోపము పట్టఁ బగ్గములులేక యున్మత్తువలెఁ లేచి మండిపడుచు నాతనికి ప్రత్యేకముగాఁ జీకటికొట్టుశైదు విధించి చంద్రగిరిదుర్గమునకుఁ బంపించెను. అటుపిమ్మట వాని భార్యను, బిడ్డలను నచటికే పంపెను. వీరిప్రయత్నము విఫలమై రంగరాయునిబ్రతుకు మఱింత దుర్భరమైపోయినం దుకు ఖేదపడుచు యాచమనాయఁడు ధైర్యసాహసముల ప్రసిద్ధిగాంచి విశ్వాసపాత్రుఁడుగా నున్న మఱియొక యువ కుని రప్పించి ఓయీ! రంగరాయలు చంద్రగిరిదుర్గమున నున్నవాఁ డని వినుచున్నాను. ఇప్పు డాదుర్గమును సంరక్షించు చున్న భటుల సంఖ్య తక్కువగా నున్నట్లు తెలియుచున్నది. మఱియు జగ్గరాయలు తనపక్షమును బలపఱచుకొనుట కై మండలాధిపతులకడకుఁ బోయియున్నాఁ డని వినుచు న్నాను. ఇచటి నుండి నాసైన్యములతో నేను కదలితినా జగ్గ

రాయనికిఁ దెలిసి తన యిరువదివేలమంది సైనికులతో వచ్చి మనపైఁబడి మనల నఱకి వేయును. నీకు తోడుగా నీవంటి వీరభటులనే యైదునూర్ల మందిని నీకు స్వాధీనపఱచు చున్నాను. నీవు నాయకత్వమును వహించి చంద్రగిరిదుర్గ మును భేదించి రంగరాయనిఁ జెఱనుండి విడిపించికొని రాఁ గలవా' యని ప్రశ్నించెను. ఇది యెంతకార్య మస్లే కార్యము నిర్వహించుకొని వత్తును. ప్రాణములున్నను గోల్పో వుదును కాని రాయలను తీసికొని రాకుండ రిక్తహస్తము లతో రా నని ప్రతిజ్ఞావాక్యములను ధైర్యముతోఁ బలికెను.

అ ట్లైయిదువందలసైనికులను సన్నద్ధము చేసి యాతని కి నాయకత్వము నొసంగి పంపెను. అంతట నావీరయువక నాయకుఁడు ధైర్యముతోఁ బోయి యాకస్మికముగా దుర్గము పైఁ బడి కావలివానిని సంహరించి ద్వారములను నివ్వారించి కొనిపోయి రక్షకసైన్యముపైఁ బడి నుగ్గునూఁచఁగా వారి యెదుట నిల్వఁజాలక హతశేషు లయినవారు పఱువిడి పోయిరి. ఈ విజయవార్తను యాచమనాయకునికిఁ బంపుచు జగ్గరాయలును, వానిసైన్యములును వచ్చి నన్ను ముట్టడిం చకమునుపే మాకు సహాయార్థము గొంత సైన్యమునుఁ బంప వలసిన దని యావీరయువకుఁడు ప్రార్థింపుచు వ్రాసెను గాని యీ సైన్యము వచ్చి వారిని గలిసికొనుటకుఁబూర్వమే జగ్గ రాయలసైన్యములు వచ్చి దుర్గములోఁ జొఱఁబడి యాభ టుల నొక్కని నైన విడిచిపెట్టక సంహరించివైచిరి.

ఈప్రయత్న మిట్లు తుదముట్టిన వెనుక జగ్గరాయలు రంగారాయలు బ్రతికియున్నంతదనుక యాచమనాయఁ డిట్టి ప్రయత్నములను జేయుచుండక మానఁ డని తలంచి రంగరాయని, వానికుటుంబమును దెగటార్చవలయునని నిశ్చయించికొని ఘోరమైన హత్యకుఁ బూనికొనియెను. యాచమనాయఁడు శక్తివంచనలేక యెన్నివిధములచేతఁ బ్రయత్నించినను రంగరాయని రక్షింపఁజాలకపోయెను. విధిచైదమున కష్టమేమి యుండును ?

ఒకనాఁడు జగ్గరాయలు నీచుఁడును, దుర్మార్గుఁడును, హంతకుఁడును, మానవస్వాభావికవర్తనమునకు విరుద్ధవర్తనము గలవాఁడు నగు తనసోదరుని రప్పించి వాని నిట్లు ప్రేరేపించెను. సోదరా! ఈయాచమనాయఁడు నాకు మనశ్శాంతి లేకుండఁ జేయుచున్నాఁడు. ఎప్పటికైన నీతఁడు మనప్రాణముల దీసికొనక మానఁడు. ఎన్నియో భూములు, ద్రవ్యము, పదవులు నొసంగెద నని యెంతయాస పెట్టినను, తనపట్టినపట్టు విడువక రంగరాయని పైగలప్రేమ వీడకయున్నాఁడు. ఎంతకాలము రంగరాయలు బ్రతికియుండునో యంతకాలమాతనిం దక్క యన్యులఁ గొలువఁజాలఁడు. రంగరాయల మరణము మనకు క్షేమకరము గావునఁ దక్కినవిషయము నీకు విడిచి పెట్టుచున్నాను.”

ఇట్టి పల్కులు తనయన్ననోటనుండి వెల్వడినతోడనే యాదురాత్ముఁడు కత్తిదూసి “ఇదెంతటి? కార్యము నేన

నిర్వహించి వత్తు" నని బయలు వెడలిపోయెను.

ఇట్లాతఁడు తన్నుతా నెఱుంగని చిత్తములో మానుషస్వభావమును సంపూర్ణముగా విడిచిపెట్టి రాక్షసా కృతి వహించి రంగరాయలున్న ప్రదేశమును వెదకికొనుచుఁ బోయి యాతని వీక్షించి "ఓయీ! రంగా! నేటితో నీయ కాలము పరిసమాప్తిఁ జెందినది. ఆ పని నీకత్తితో నీవు తీర్చుకొందువా? ఆ కార్యము మఱియొకఁడు తీర్పవలయునా? వెంటనే ప్రత్యుత్తర మిమ్ము. ఇంక జాగుసేయఁదగదు." అని గట్టిగా నార్చి పలికెను.

వీని యాకృతిని వీక్షించియు, వీని క్రూరము లయిన వాక్కుల నాలించియు నొక్కింతయు చలింపకుండ ధైర్యమును వీడక యాతనితో 'ఓయీ నేను మరణములో నొకన్నులను మూయులోపల నా భార్యను, బిడ్డలను జూడవలయు నని యున్నది. నా కావల మొసంగవా?' యని పలికెను.

అంత భార్యయు, బిడ్డలును నాతనికడకు వచ్చిరి. వారలనుఁ జూచి విచారింపక తెగువతో శాంతవచనముల నిట్లు పలికెను. 'నే నిపుడు చావవలయును. నే నెవ్వరికి నెట్టి యపకృతియుఁ జేసి యుంపలేదు. అన్యాయముగా నొకరి సొత్తు నేను దీసికొనలేదు. చావన్న భయము నాకు లేశ మాత్రము లేదు.' అని పలికెను.

"ప్రభూ! అట్లనే కానిమ్ము. నన్ను నీ శత్రువులచేతఁ బడకుండ ముందుగ ద్రుంచివేయుము. అదియె నా కోరిక;

నీకు పాపము లేదు. ఇంతకన్న నా కేమియుఁ గోరిక లేదు. నా కోరిక దీర్పుము" అని ధైర్యముతో నామె వేఁడికొనెను.

అంత రంగరాయలు మాఱుమాట పలుక లేదు. తన చంద్రాయుధముతో నామె వక్షఃస్థలమును బొడిచివైచెను. వానికుమాళ్ళ నిరువురను, ఒక కుమార్తెను, నష్టే గావించెను. ఇం కొకయాఁడుబిడ్డ గలదు. ఆబిడ్డ యేడువ లేదు. రాయల కాబిడ్డయం దెక్కువ మక్కువ యుండెను. ఆబిడ్డ విచారముతో తండ్రినిఁ జూఁచుచు నిలువంబడి యుండుటను జూచి రంగరాయలు గిఱ్ఱున వెనుకకుఁ దిరిగి కత్తితోఁ తన వక్షఃస్థలమును పూర్ణమైన సత్తువతోఁ బొడుచుకొని క్రిందికొఱఁగి ప్రాణములను విడిచెనఁట! ఆపాపాత్ముఁ డగు జగ్గరాయనితమ్ముఁడు మరణముఁ జెందిన రాయనిబిడ్డ బ్రతికియుండరా దని మానుషత్వమును విడిచి తనఖడ్గముతో నాచిన్నియాఁడుబిడ్డనుగూడఁ దుత్రించివైచెనట! ఈ విధానము పోర్చుగీసువారి లేఖలు సారాంశమునుబట్టి వ్రాయఁబడినది.

కాని యొకనాటిరాత్రి ద్రోహి యైనజగ్గరాయతే వారి కారాగృహమును బ్రవేశించి నిద్రపోవుచున్న రంగరాయుని, వానిభార్యను, బిడ్డలను సంహరించిరని యాకాలమున రచింపఁబడిన సాహిత్యరత్నాకరము, రఘునాథాభ్యుదయ మను గ్రంథములనుఁబట్టి తెలియు చున్నది. ఎట్లయినను యాచమనాయనిచే సంరక్షింపఁబడిన రాకుమారుఁడు తక్క రంగరాయని కుటుంబమంతయు నాలెసితో నీవిధముగా

నాశనమై పోయినది.

ఇట్టి దుష్కృత్యమును గావించిన జగ్గరాయలకు మన శ్శాంతి యెక్కడ కలుగును? యాచమనాయని కీఘోరమైన వృత్తాంతము చెవినిఁబడినతోడనే యాగ్రహామహోదగ్రుఁడై జగ్గరాయని కీట్లు వర్తమాన మంపెను.

"ఓజగ్గరాయా! నీస్వాధీనములో నున్న నీ ప్రభువును, వానిబిడ్డలను దయ లేశములేక సంహరించి పౌరుషహీనులు గావించు దుష్కృత్యముఁ జేసినావు. అది వీరపురుషధర్మము కాదు. నీవు పురుషుఁడ వైతేని యారాయలపుత్త్రుఁడే యొ కఁడు సురక్షితముగా నాకడ నున్నవాఁడు. వానిని నాతోఁ గూడ నీవును నీసైన్యములు వచ్చి బహిరంగప్రదేశమునఁ గత్తికట్టి పోరాడి జంపుఁడు. అప్పుడుగాని నీవును నీమేనల్లుఁ డును ప్రభుత్వము సేయుటకు సమర్థులు కారు. అట్లు చేసిన నాఁడే నీమేనల్లుని సింహాసనముసఁ గూర్చుండబెట్టఁగలవు. అంత పర్యంతము రాజ్యము నీకుగాని నీమేనల్లునకుగాని స్వాధీన మైన దని తలంపకుము. నిన్ను మాత్రము ప్రాణములతో విడుచువాఁడను గా నని యెఱుంగుము. ఇట్టి దుర్మార్గముఁ జేసిన నిన్ను దునుమాడుదనుక నీయాచమనాయఁడు నిద్రించు వాఁడు కాఁడని నమ్ముము.

జగ్గరాయలు గావించిన యీదుష్కృత్యము దేశమం దంతట వెంటనే వ్యాపించెను. అట్లు వ్యాపించినతోడనే రంగ రాయలయం దభిమానము, విశ్వాసముగల సామంతరాజులు,

భక్తివిశ్వాసములు గలదండనాయకులు, న్యాయము, ధర్మము దప్పనిభృత్యులు, కోపోద్దీపితులై దుర్మార్గుఁ డైనజగ్గరాయని నాశనము చేయఁవలయునని నిశ్చయించుకొనిరి. దుర్మార్గుఁ డైనవాఁడు కాలక్రమమున నాశనము జెందకపోఁడనియుఁ బ్రజలఁ బీడించి మోసమున సజ్జను లైనవారి కపకారము జేయువాఁడు తప్పక నాశనమగుననియు, యాదుర్వార్తవినిన వారు తలంచిరి. వీరపురుషు లనేకులు కత్తిగట్టి యాచమనాయనిపక్షమునఁ బూని జగ్గరాయని దునుమాడుదిన మెన్నఁడు చేకూరునా యనితలంచుచుఁ దగుప్రయత్నములఁ జేయుచుండిరి. సామంతరాజులనేకులు దుర్మార్గుఁ డైనజగ్గరాజును తుచ్ఛునియఁలుగ నటికి రంగరాయలుకుమారుఁడు బాలుఁడు నైనరామదేవరాయని సామ్రాజ్యాధిపత్యమున నిల్పి పట్టముఁ గట్టి సంకల్పించి సేనానివహముల సమకూర్పఁ దమ దండనాయకుల కాజ్ఞాపించిరి. దేశములోని ప్రజలెల్లరు రాజకుటుంబమును నాశనముఁ జేసినవాఁడు ప్రజలరక్షించునా యనియుఁ బ్రజల మాయోపాయమున వంచించి పరిపాలింప నెంచిన వాఁడు నాశనముగాక మానఁ డనియుఁ దలంచి జగ్గరాయని నాశనము విను దిన మెప్పుడు సమకూడునా యని తలంచుచుండిరి. దుర్మార్గుల నాశనము జేయకున్న లోకము దుఃఖ పరంపరలపాలు గాక మానదని తలంచి సంస్థానములోని వీరు లంద ఱొకటై సేనలలోఁ జేరి యాచమనాయనికి బాసటయై నిలువ సంకల్పించిరి.

జగ్గరాయలును పట్టిపట్టణమునం దేమారక యనేక మండలాధిపతులను మాయోపాయవిధానములఁ దనప్రక్కకు నాకర్షించు చుండెను. సామ్రాజ్యమును నిరుపక్షములు లేర్పడినవి. అఱువదివేల సైనికులను జగ్గరాయలును, ముప్పదివేల సైనికులను యాచమనాయఁడును ప్రోగుచేసిరి. ఇంతవఱకును నక్కనుసుల్తానుల సాహాయ్యమింక లేదు. సాధారణముగ నింక జోక్యమును గలిగించుకొనలేదు. జగ్గరాయలయొక్క సైన్యమెక్కు-వగలదని యాచమనాయఁడు డెన్నఁడును భయపడియుండలేదు. సత్యము, ధర్మము, తన పక్షమున గలవను దృఢవిశ్వాసముతో, నున్నవాఁడు యాచమనాయఁడు. తనకే జయము కలుగునన్న విశ్వాసముతో రామదేవరాయని వేయికన్నులతోఁ గాపాడుచుఁ బదివేలసైన్యములననుసరించుచు నుండెను వచ్చెను. వేంకటపతిరాయలు మరణముఁ జెందిననాటినుండి మూఁడు సంవత్సరములకాల మీతగవులలోఁ గడచిపోయి నది. అనేకపర్యాయములు రామదేవరాయనిఁ బట్టుకొన వలయు నని జగ్గరాయలు యాచమనాయని సైన్యములను దలపడుచు వచ్చెను గాని యాతనికి విజయము సమకూరలేదు. యాచమనాయఁడు తనసైన్యములను మూఁడునాలుగు భాగములుగా విడఁదీసి దగ్గఱగా నుంచుకొనుచు రామదేవరాయ లేభాగమున నున్నదియుఁ దెలియకుండఁ జేయుచు వచ్చెను. రాజబంధువులనేకులు రామదేవరాయలపక్షమును వహించి యాచమనాయనితోఁ జేరిరి. కాని యధిక సైన్య

ములు గలవారును బలాఢ్యులు నైనతుండీరమండలాధిపతి యగు కృష్ణప్పనాయకుఁడును పాడ్యమండలాధిపతి యగు ముద్దుకోరప్పనాయఁడును వేంకటపతిరాయలయెడఁ గల పూర్వద్వేషమును బురస్కరించికొని జగ్గరాయలపక్షమునఁ జేరినందున నతనిబల మెక్కువగా నుండెను. అందుచేత యాచమనాయఁడు తనపక్షమున నింకను సైన్యము నధికముగ సమకూర్చుకొనవలసియుండుటచేత మనస్ఫూర్తిగా జగ్గరాయల సైన్యముల నెదుర్కొనక తప్పునిపట్టువల సర్వేక్షణార్థము పోరాడుచు గాలయాపనము సేయుచుండవలసి వచ్చెను గాని పౌరుషము కొఱవడి గాదు. జగ్గరాయల సైన్యములు తుండీరమండలాధిపతి యగు కృష్ణప్పనాయకుని సైన్యములతోఁ గలిసికొని రామదేవరాయనిఁబట్టుకొనుటకై రామదేవరాయని పక్షమునుబూనిన సైన్యములను, అనఁగా యాచమనాయనిఁ జేరిన సైన్యముల నెదుర్కొనుచు నచట రామదేవరాయలు లేకుండుట దెలిసినేని వారిని వీడి మరియొకసైన్యమును దలఁపడు చుండెను. వేంకటపతిరాయల యెడఁగల పూర్వవైరమును పురస్కరించుకొని తుండీర మండలాధిపతి యగు కృష్ణప్పనాయకుఁ డిదివఱకె జగ్గరాజు సైన్యములనుఁ గలిసికొని చిక్కుకలిగించుచున్నాఁడు. మధుర నాయకుఁడును వీఁ వేంకటపతిరాయలయెడఁ గలపూర్వవైరములను బాటించియె జగ్గరాయనికి బాసట యయ్యెను. జగ్గరాజు, తుండీరమండలాధిపతియు గలిసి మధురనాయకుఁడగు

ముద్దువీరప్పనాయని సైన్యములతో జేసికొనవలయు నని చేయు ప్రయత్నములను భగ్నము గావింపుచు దన సైన్యములను మధురనాయకునకు శత్రువును, వీరసంకటపల్లిరాయల భృత్యకోటిలోనివాఁడు నత్యంత మిత్రుఁడుగా నుండి సామ్రాజ్యపక్షమున నున్న తంజావురినాయకుఁ డగు రఘునాథనాయని సైన్యములఁ గలిసికొనవలయు నని యాచమనాయఁడు మొదలుగా రాజపక్షమువారి ప్రయత్నములను భగ్నము గావింపుచు జగ్గరాజు మొదలుగా రాజద్రోహపక్షమువారును, ప్రయత్నించుచుండుటవలన నాకాలమునఁ బలుతావులయందు నుభయపక్షములవారికిని ఘోరయుద్ధములు జరుగుచు వచ్చెను. ఎంతటిమహావీరుఁ డైనను రఘునాథనాయనితోఁ గలియకున్న యాచమనాయఁడు జగ్గరాయని సైన్యములను, వారిపక్షమువారి సైన్యములను నోడించుట సులభసాధ్య మగు కార్యము కాదు. యాచమనాయనికి రఘునాథరాయలను గలిసికొనవలయు నన్న తుండీరమండలాధిపతి రాజ్యములోనుండి పోవలయును గాని వేఱొక మార్గ మనువుగఁ గన్పట్టలేదు. ఈసందర్భమున జగ్గరాయని తోను, వానిపక్షమునఁ జేరి సామ్రాజ్యమునకు విద్రోహులుగాఁ బ్రవర్తించుచున్న తదితరులతోను యాచమనాయనికి జరిగిన యుద్ధములనే తనబహుళాశ్వచరిత్రమునందు దామర్ల వెంగళభూపాలుడు తన బావమఱఁదియగు యాచమనాయనిశౌర్యకృత్యములను దావలుపాపవిభు నుత్తరమ్ముగారి

కపి నోడించుటయు, మన్నారాజులను తిరుపతినుండి బాహు విక్రమంబునఁ బాఱఁదోలుటయు, చెంగలుపట్టు నాక్రమించిన రీతియు, పాలెంబుకోటబహిర్భాగమున యతిరాజుపై గవిసి చూపిన శౌర్యపటిమయు, అంతకుముందె జగ్గరాజుమున్నగు ప్రముఖులను తిరుచనాపల్లిదారను పీచమడంచుటయు వర్ణించెను.

ఇతఁడు ఉత్తరమునుండి దక్షిణదిశకు శత్రుసైన్యముల సమమునుండి యుద్ధములుసేయుచు విజయములను గాంచుచు రఘునాథరాయనిఁ గలిసికొనుటకై పోవుచుండుటయు నిపుణముగ దెలిపెను. ఈమహావీరుఁడు తనపట్ల మహాద్వేషముతో నున్నరఘునాథనాయనితోఁ గలిసికొన్నయెడల నగ్నికి వాయువు తోడ్పడినటుల రామదేవరాయని పక్షము వార్థు విజృంభించి తప్పక రామదేవరాయనికిఁ బట్టముఁ గట్టఁగల రని భయబడుచు నీతని జగ్గరాయ లడ్డగింపుచు వచ్చెను. పైన నీవీరునిచే చేఁగొందిన యతిరాజు జగ్గరాజునకు దాయాది. ఇతఁడు రామదేవరాయలు పట్టాభిషిక్తుఁడు గాకుండ నడ్డుపెట్టిన ద్రోహులపక్షముననుండి యుద్ధములు చేసి పలాయనుఁ డయ్యెను రామదేవరాయలు పట్టాభిషిక్తుఁ డయినవెనుక వానికి తనకుమార్తె కొండమ్మ నిచ్చి వివాహముఁ జేయవలసిన వాఁ డయ్యెను.

ఈ విషయము తుండీరమండలాధిపతి యగుకృష్ణప్ప నాయని, వీరవేంకటపతిరాయ లీతఁడు సామ్రాజ్యమునకు

ద్రోహియై ప్రవర్తించినందువలనఁ బెనుగొండనగరమునఁ జెఱబెట్టి యున్నప్పుడు రాయలకు విశ్వాసపాత్రుఁడై భక్తితో మెలఁగిన రఘునాథనాయనికోరిక ననుసరించి బంధవిముక్తుని గావించెను. ఆవిశ్వాసముచేత నితఁడు తన కుమార్తెలలో నొకర్తును రఘునాథనాయని కిచ్చి వివాహము చేసెను. ఇట్లు జరిగినను మాత్సర్యగ్రస్తుఁడై యీతఁడు రఘునాథనాయని శత్రువు లగుమధురనాయకుఁ డైన వీరప్పనాయనితోడను, వానిమిత్రుఁడగు జగ్గరాయలతోడను కలసి యల్లుఁడయిన రఘునాథనాయనితోఁ బోరెను. రామదేవరాయలరక్షకుఁ డగుయాచమనాయనితోడను బోరాడుటకు సిద్ధపడెను. యాచమనాయఁడు రఘునాథనాయనితోఁ గలియకుండ నెన్నియో యాటంకములను గల్పించి యిక్కు పెట్టుచు వచ్చెను. ఇంకను విశేష మేమన నితఁడు పోర్చుగీసువారికిఁ బరమమిత్రుఁడు గాఁ గూడ నుండెను. వీని సైన్యములో నొక పోర్చుగీసుపటాలము గూడ నుండెను.

ఈ పోర్చుగీసుభటులను యజ్ఞనారాయణదీక్షితులు తన సాహిత్యరత్నాకరమునందు 'పొడవుగ నుండు మీసములు గలవారనియు, వంగిన కనుబొమ్మలు గలవా రనియు, కోలమోము గలవా రనియు, రాగిరంగు మేనులు గలవా రనియు, టోపీలలో నెఱ్ఱని పక్షియీకలను ధరించువా రనియు, ఎఱ్ఱని లాగులను తొడగువా రనియు, కవచములు ధరించువా రనియు, పెద్దకత్తులను చేఁబూనువా రనియు

నభివర్ణించి యున్నాఁడు. యాచమనాయని సైన్యములు రఘునాథనాయని సైన్యములను జేరకుండుట కై జగ్గరాయలు ప్రోత్సహించినందువలన మధురవీరప్పనాయఁడు కావేరి కడ్డముగాఁ గట్టఁబడిన పెద్దయానకట్టనుగూడ బ్రద్దలు కొట్టి నాశనము గావించె నని సాహిత్యరత్నాకరమునందును, రామభద్రాంబ విరచిత మగు రఘునాథాభ్యుదయమునందును, గూడఁ దెలుపఁబడి యుండెను. ఈ సందర్భమున రాజవిద్రోహ పక్షమువారు చేసిన దుండగములను జెప్ప సలవి కాదు. ఇంత చేసినను యాచమనాయఁడును, రఘునాథనాయఁడును వీరి ప్రయత్నముల నన్నిటిని భగ్నము గావించి విజయపతాక మెత్తుట తప్పినది కాదు.

యాచమనాయఁగు రామదేవరాయని వెంటనిడుకొని వచ్చుచున్నాఁ డని విని తాను తన సైన్యములతో కుంభకోణమునకుఁ బోయి వారలను గలిసికొని కుంభకోణమునందు రామదేవరాయలను బట్టాభిషిక్తునిఁ జేయుటకు నిశ్చయించికొని రాజ్యపరిపాలనాభారము నంతయు మంత్రియగు గోవిందదీక్షితుల పైఁ బెట్టి బయలు వెడలెను.

అట్లు బయలువెడలి రఘునాథనాయకుఁడు కుంభకోణమువద్ద రామదేవరాయలను వానిరక్షకుఁ డగుయాచమనాయనిఁ గలిసికొని వారలను తంజాపురికిఁ గొనివచ్చెను. విజయనగరసామ్రాజ్యము దక్షిణభాగముననున్న చోళమండలము వారొక్కరు తక్క తక్కిన వారెల్లరును సామ్రాజ్యవిద్వేషు

లై జగ్గరాయలపక్షమునఁ జేరికొనిరి. ఉత్తరభాగమునందలి మండలాధిపతులలోనే యిద్దఱుముగ్గురో తక్క తక్కినవారు రామదేవరాయని ప్రక్కఁజేరినవారగుటచేత ప్రధానయుద్ధ రంగము దక్షిణదిశయందే యేర్పడుటచేత నుత్తరమండలాధి పతుల సైన్యముల సంఖ్యకంటె దక్షిణమండలాధిపతుల సైన్య మధికముగ జేరుట కనుకూలపరిస్థితులు కలవు. కాని తంజా పురాధీశ్వరుఁడు రఘునాథనాయకుఁడు సామ్రాజ్యపక్షమునఁ జేరుటచేత నాలోపము గన్పట్టదేమి. మఱియును జగ్గరాజు పన్నిన దుస్తంత్ర ముత్తరమండలములవారికి బోధపడినట్లు దక్షిణమండలములవారికి బోధపడి యుండక పోవచ్చును. అది యునుగాక తుండీరమధురమండలాధిపతులు జగ్గరాయుని చేరుటకూడఁ గా నచ్చును. కొందఱు జగ్గరాయుని పక్షమే న్యాయ మైనదని తలంచి యుండ వచ్చును. ఈ తుది యుద్ధమునాఁటికి జగ్గరాయలు తన నాయకత్వమును పాండ్యమం డలాధీశ్వరుఁ డగు వీరప్పనాయనికిని, యాచమనాయఁడు తన నాయకత్వమును చోళమండలాధీశ్వరుఁ డగు రఘునాథ రాయనికిని విడిచిపెట్టిరని చెప్పక తప్పదు. ఇట్లుభయపక్ష సైన్యములకుఁ గావేరీతీరమున తోపూరుగ్రామ సమీపమున ఘోరసంగ్రామము జరిగినది. ఈ యుద్ధము 1616—17 సంవత్సరమున జరిగినట్లు గుంటూరివాస్తవ్యుఁ డయిన అయ్యవరాజు నారప్ప వ్రాసిన కమ్మనక్కణ మను లేఖ వలనఁ దెలియుచున్నది.

* క్రిందిలేఖ తంజాపురీశ్వరుఁడును, రఘునాథనాయని పుత్రుఁడు నగు విజయరాఘవనాయనిచే రచియింపఁబడిన 'రఘునాథాభ్యుదయ' మను నాటకమునఁ జొనుపఁబడి యున్నది.

కమ్మవక్కాణ :-

"శ్రీమన్మహాచోళ సింహాసనేంది
రా మనోహరు లైన రఘునాథ
నయ్యవారికి యుత్తరాది గుంటూరి
యయ్యపరాజు నారప్ప విన్నపము.
అంచిత నలవత్సరాషాఢ శుద్ధ
పంచమీపుష్యార్కపరిఘయోగమున
స్వామివారా పళవానేరినగర
నామతీర్థము పురాణశ్రవణంబు
రామవిగ్రహపూజ రామజపంబు
శ్రీమూర్తి దానాద్యశేషదానములు
గావించి విజయంబు గలుగ నక్షతలు
శ్రీవైష్ణవు లొసంగ శిరమునఁ దాల్చి
ఆదిత్యహృదయజపానంతరమున
నయుబాగుగడియలయపు డారగించి
భేరుల మ్రోయించి పెండ్లికిఁ బోవు
తీరున తగిన ముస్తీదు గావించి
మొదటి పాళెంబున కొలువు సేయించి

కదలి వచ్చి విజయనగరుఁడాద్రి నెక్క
రామభద్రగజాధిరాజంబు నెక్క
రామభద్రకుమారరత్నంబు గొలువ
మతిశాలి పురుషోత్తమయ నరసప్ప
జతగూడి సగరిమదాశీల్ గనుక
యెదు రెచ్చరించుచు నేకపార్శ్వమున
మదగజం బెక్క సమ్మోదమున నడువ
అస్తిప్పయళగవ్వ యగాస్త్ర నై నొక్క
మస్తగ్గుపై నెక్క మక్కువ నడువ
రాజులు మన్నీలు రౌతులు దొరలు
తేజీల పై నెక్క ధీరులై కొలువ
చేరువ నొక గంధసింధురం బెక్క
యారామదేవరాయలు చనుదేర
తరతరమ్ములకును తగ నైనకతన
నెఱనమ్మఁ దగినకోనేటి కొండ్రాజు
కట్టరంగపరాజు కస్తూరిరాజు
మిట్టపాళెంపు సంపెటనాగరాజు
రామరా జలయరాము రఘునాథరాజు
మామ ఓబలరాజు మనుబోలురాజు
శ్రీరంగపతిరాజు శ్రీగిరిరాజు
వీరరాఘవరాజు విఠ్ఠలరాజు
ఖండేల్లఖిత్రరాజు నారపరాజు

కందనవో్ట్రాజు గడితిమ్మరాజు
కాలువ రాజులు కడపరాజులును
పాకెలరాజులు పంటరాజులును
శ్రీపతిరాజు కైజీతంపుదొరలు
జూపల్లివారు దేసురిరెడ్ల తెగలు
మామమూర్తెప్ప గుమారరంగయ్య
సామినాయనివారు బలుబూరివారు
మండువవారు కంబము కొండవీటి
కొండపల్లిరెడ్లు సంకుశేరావువారు

... ...

మాందనసేపెరుమా మొదలారి
మొదలైనగురిదొరల్ ముందర నడువ
కదనరంగమునకు కదలి పోవుటకు
నేఁడెనిమిది వేల వెలగోలుప్రజల

... ...

చివగడల్ కైదువుల్ సెలవు సేయించి
సవరణాతో నేరు జాలకప్పించి
భ్రమసిన పడమటిపాళెంబుమీఁద
దుమికి హటూహుటి దోకొన్నినడుమ
అమ్ములచేత చేయమ్ములచేత
దుమ్ములచేత దోదుమ్ములచేత
బల్లెలచేత తుపాకులచేత

నల్లమూఁకలచేత నఱఁగొంటఁ బైన
మత్తేభములచేత మావులచేత
కత్తులచేత చీకాకుసేయింప
పోరిలో ననుసాగొబ్బూరిజగ్గరాజు
పారె మూఁకలవెంట బడి మాకరాజు
దగనొట్టి పగబట్టి దళవాయి పేంచు
సిగవిడి తెగనార చిందింప కేఁగ

... ...

వడివడిపారె రావిళ్ల పూఁదన్న
మధురవారిని గూర్చి మ మ్రింగెఁ జేసి
విధి యంచు తనపాలివిధి దూఱుకొంచు
దొరలెల్ల నవ్వంగ తుండీరవిభుఁడు
పరువెత్తె తన చెంజిపట్టణంబునకు
తిరువంది నాపిళ్ళ తిత్తప నట్టి
పురము తిమ్మానేఁడు భుజబలరావు
చినరాతు యొట్టను నట్టిలో నైన
తనవద్ది దొరలెల్ల తనుడించి పోటు
యుంతుల నెపెఁ బాసి యిలు చూఱయిచ్చి
సంతరించినబొక్కసము విడఁ బుచ్చి
తురగంబు డిగ్గి కైదువ పాఱవైచి
తిరిగిపాఱు వాడంగ పీరపనేఁడు
జయలక్ష్మిఁ జేపట్టె స్వామివారపుడు

దయమీఱఁగా ధర్మదారపట్టించి
బంగారు బొమ్మను పాండ్యభూపాలుఁ
డింగితవేది యై యిచ్చిన మెచ్చి
పంపాపురము చేరి తనవంశవజ్ర
పంజరంబై సార్వభౌమ సామ్రాజ్య
లక్షణాంగాలంకారి కీర్తిసతి సతియు
కృష్ణసంభవ రాజగోపాలుఁ డనఁగ
విజయసంభావియై వెలయుచు నున్న
విజయరాఘవనామ విఖ్యాతిఁ గాంచి
భూముహూర్తమున బట్టాభిరామాభి
రామ మై మించు శ్రీరామసౌధమున
చలువరాజగతిపై ఁగొలువాపసిఁడి
పలకలగొన్న చప్పరములోఁ జేరి
పేరోలగంబున్న పెద్దమ్మవారి
గారవు తొత్తినా రని వ్రాసి రాఁగ
కొలువులో చదివించికొని స్వామివారి
బలపౌరుషము తెంచి పాచ్ఛాప్రవాను
సమదోద్ధతోత్తుల బాల లాలించి
తనముద్రచే కాగితము శిక్షా చేసి
ఘనముగా మీఁ కడుగరలు గట్టించి
హనుమోజిసంతుల సంపించినారు
గుంటువలెస పెంచిన దిక్కుఁడికార్య
మూటు గాన నటుఁగుండపరించేది."

ఈ కథాప్రకరణమునందు రామదేవరాయనిపక్షము లోని నాయకులను పరిశీలించినపుడు యాచమనాయని నామము స్మరింపఁబడకుండుట సత్యాశ్చర్యకరమైనవిషయము. ఇంతేకాదు. రఘునాథాభ్యుదయమునందు నీకీర్తి యంతయు రఘునాథనాయని కొక్కనికే కట్టిపెట్టెను. బహు శాశ్వచరిత్రము సంగ్రహమునకే ముడివెట్టెను. రామ రాజీయమున యాచమనాయని యర్జునునిగను, రఘునాథ నాయని కృష్ణునిగను, జగ్గరాజును దుర్యోధనునిగను, రామ దేవరాయని ధర్మరాజుగను, చెంచునాయని దుశ్శాసనుని గను, వీరప్పనాయని శకునిగను, వెంకని శల్యునిగను, మాక రాజును కర్ణునిగను, రామదేవుని మేనమామ యగు ఇల్లెళ్ల సింగరాజును (పరసింహరాజు) భీమసేనునిగను నభివర్ణించి కురుపాండవయుద్ధముతోఁ బోల్చియున్నాఁడు.

రామభద్రాంబ యను కవయిత్రి తాను రచించిన 'రఘునాథాభ్యుదయ' మను సంస్కృతకావ్యమునం దీ యుద్ధము నిట్లభివర్ణించి యున్నది. శత్రుసైన్యములతో రాయల సైన్యములు యుద్ధమునకుఁ దలఁపడినప్పుడు పూర్వ పశ్చిమసాగరములు రెండు నెదుర్కొన్న ట్లుండెనఁట! మొట్ట మొదట ఫిరంగులు తుపాకుల యుద్ధముఁ బ్రారంభమై కొంత కాలము జరిగిన వెనుక రఘునాథరాయని యాశ్వికపటాల మర్ధచంద్రాకృతిగ నేర్పడి మధురసైన్యములను గ్రసించి చుట్టఁబెట్టి ధ్వంసము చేయుచుండ వారివెనుక పదాతివర్గము

వారు వచ్చి పైఁబడి రట! వారిని నివ్వారించుట దుస్సాధ్య ముగ నుండి కుప్పతిప్పలుగఁ దమవారు గూలుచుండుటఁ జూచి రణరంగమున నిలువఁజాలక తొలుత మధురసైన్యము వెన్నిచ్చిపాఱఁ దొడంగెను. ఆదురంతమును జూడ జగ్గ రాయలును వానిబంధువర్గమును, వానిసైన్యములును రఘు నాథనాయని సైన్యముల నెదుర్కొని ఘోరసంగ్రామము సల్పిరి. జగ్గరాయనిఁ జూచినతోడనే రఘునాథనాయఁడు సింహగర్జనము గావింపుచు తన యీఁటెలపటాలమునుఁ బురి కొల్పుకొని వానిపయిఁ బడి యీఁటెలతో వానిని, వానిబంధు వులను, వానిసైన్యములను బొడిచివైచి నాశనము గావించి రఁట.

జగ్గరాయనిచే నాశనము గావింపఁబడిన యానకట్ట వానిసైనికుల పుఱ్ఱెలతో నింపి రక్తముతో నదికించి యా యానకట్ట రఘునాథనాయఁడు పునర్నిర్మాణము చేసెనా యన్నట్లుగఁ గంటి కగపడె నని రామభద్రాంబ వర్ణించినది. ఎప్పుడు జగ్గరాయలును వానిబంధువర్గమును సమరమున నేలఁ గూలిరో యప్పుడు వీరప్పనాయనికిఁ దనరాజ్య ముండునో యూడునో యను భీతి జనించి దానిఁ గాపాడుకొనవలయు నన్న యావేదనతోఁ గూడినయాతురము పుట్టెను. తన యేనుంగులను, తనగుఱ్ఱములను, తనబొక్కసమును తన కుటుంబమును సహితము విడిచిపెట్టి క్రోశమాత్రము సిగ్గును పోఁద్రోలి పఱువెత్తుకొని పోయె నఁట! తుండీరవిభుఁ డయిన

కృష్ణప్పనాయుడును నూతన పాండ్యసామ్రాజ్యమును స్థాపించి ప్రీతచిత్తుం డై తనయుద్యోగస్థులెల్లరు నప్పుడుండిన విధిని దూరముకొనుచుం డాటిపోయెనట! తమ మిత్రులందరును బలాఢ్యులగు చుండుటను గాంచియు దళవాయి చెంగము, గాండీవ్య వెంకు, మూల శాస్త్రి మొదలగు శత్రురాజులు పెనుగొండ [illegible], శస్త్రప్రసాదములతోను [illegible] ప్రత్యక్షముగా గన్పట్టుచుండిన నాద్యశ్యము [illegible] రగుట ధైర్యమును గోల్పోయి పక్కాలముచూచి [illegible] బుద్ధి చెప్పిరి. మధురనాయకుడు తిరుమలప్పనాయుని బంధించి సైనికులు రఘునాథరాయని సమ్ముఖమునకుం గొనిరాంగా నాతడును వానిప్రాణములను గాచెనట! ఈ విజయమును సూచించు రఘునాథనాయకుని విజయస్తంభమును గావేరీ తీరమున ప్రతిష్ఠాపించెను. పాతశేషులయిన శత్రునాయకు లెల్లరును తామ దేవరాయలను శరణుజేసుకొనవలసినవా రయిరి. తరువాతి నాసంవత్సరములలో యుద్ధావిహగ రఘునాథనాయకుడు తామ దేశరాజును సామ్రాజ్యమునకు బట్టాభిషిక్తుని గావించెను. రామదేవరాయల ప్రాణములను శత్రువులచేఁ జిక్కకుండఁ గాపాడి [illegible]నాయకుడును సామ్రాజ్యము నిలువంబెట్టి రఘునాథనాయకుడును శాశ్వతమైనయశస్సును సంపాదించుకొనఁగల్గిరి.

సమాప్తము.

[illegible] ఎలక్ట్రిక్ ప్రెస్, రాజమండ్రి—1952.

[illegible]

[illegible]